VISALAANDHRA Phone No 75301 ఉదయం ★★★ Regd No H/VJ/47

విశాలాంధ్ర

శ్రీ 2038

సంపుటి 24 సంచిక 214 | విజయవాడ 11—11—74 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7-50	రు 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

15 టన్నుల బరువుగల చేప

కోడికోడ్, నవంబరు 10

అరేబియా మహాసముద్రంలో మల్లాపురంజిల్లా పరప్పనంగడి తీరానికి 18 కి.మీ. దూరంలో 15 టన్నుల బరువుగలిగిన పెద్ద చేపను విన్న పట్టుకున్నారు. 8 మీటర్ల పొడవు 12 మీటర్ల ఎత్తు గల ఈ చేపను రెండు పడవల్ల సహాయంతో పట్టుకున్నారు.

ఈ చేపను చూచేందుకు వచ్చిన ప్రజలను అదుపులో వుంచేందుకు పోలీసులను పంపవలసి వచ్చింది

ఇదిలోకం

"తమది గాంధీనగరంలో స్మాల్ ఇండస్ట్రీనా, కురేంలేదూ, మనీపైట్‌గా వుందండీ. తర్వాత చూద్దాంలెండి"

పాట్నాకు అసంఖ్యాక జన ప్రవాహం

కమ్యూనిస్టుపార్టీప్రదర్శనలో పాల్గొనేందుకు

పాట్నా, నవంబరు 10

జయప్రకాశ్ నారాయణ విప్లవ స్ఫూర్తి మాతుక ఉద్యమాన్ని త్రిప్పికొట్టేందుకు, దొంగ విప్లవాలకు వ్యతిరేకంగానూ రేపు పాట్నాలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించనున్న బ్రహ్మాండమైన ప్రదర్శనలో పాల్గొనేందుకు బీహార్ రాష్ట్రం నలుమూలల నుండి ప్రదర్శకులు ప్రవాహంగా నేటి ఉదయం నుండి వస్తూనే వున్నారు

అసంఖ్యాకంగా వస్తున్న రైతు, కూలి, పేదలను పాట్నాకు రాకుండా నిరోధించేందుకు మార్గ మధ్యంలోనే జయప్రకాశ్ అనుయాయులు అడ్డుకుంటున్నారు రైళ్ళలో వస్తున్న వారితో జనతా చెకింగ్ పేరుతో జయప్రకాశ్ నాయకత్వానగల ధాత్ర సంఘర్ష సమితి వాలంటీర్లు కొన్ని చోట్ల ఘర్షణలకు దిగారు

తూర్పు రైల్వేలోని కరోట స్టేషన్‌లో ప్రదర్శనలో పాల్గొనేందుకు వస్తున్నవారిపై జయప్రకాశ్ అనుయాయులు దాడిచేశారు రైలులోనుండి ప్రదర్శకులను బయటకు లాగేందుకు ధాత్ర సంఘర్ష సమితి వాలంటీర్లు ప్రయత్నించటంతో జరిగిన ఘర్షణలో ఉభయవర్గాలకు చెందిన పలువురు గాయపడ్డారు

ఘర్షణ జరుగుతున్న సమయంలో రైలు బయలుదేరి వెళ్ళటంతో ప్రదర్శకులు అక్కడి నుండి ప్రదర్శనగా వినాదా లిచ్చుకుంటూ మరో రైల్వే స్టేషన్‌కు వెళ్ళారు.

ప్రదర్శకులలో 10 మంది బస్సులో వచ్చి ఈ సంఘటనను రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యాలయంలో తెలిపారు.

జయప్రకాశ్ అనుయాయులైన వందమంది యువకులు మారణాయుధాలతో ప్రదర్శకులపై దాడి చేయటంతో 100 మందికి పైగా ప్రదర్శకులు గాయపడ్డారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి తీవ్రంగా వుంది

రైలుపై కన్నుమీద ప్రయాణంచేస్తున్న వారిపై మొదట దుండగులు రాళ్ళువిసిరారు వారు క్రిందకు దిగిరావటంతో దుండగులు రైలుకంపార్టుమెంట్‌లో ప్రవేశించి విత్త క్షణారహితంగా ప్రయాణికులపై చెయ్యి చేసుకున్నారు.

ప్రదర్శకులకు చెందిన వస్తువులను, డబ్బును ఈ గూండాలు లూటీ చేశారని కరోట మండి ఇక్కడకు వచ్చిన ప్రదర్శకులు చెప్పారు ఈ ఒక్క రైలులోనే 2 వేల మందికిపైగా పాట్నా ప్రదర్శనలో పాల్గొనేందుకు వస్తున్నారు

ముఖ్యమంత్రి ప్రకటన

పాట్నా, నవంబరు 9

బీహార్‌లో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనవల్ల ప్రభుత్వ యంత్రాంగం స్థంభించిపోయిందనటాన్ని ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడు తిరస్కరించారు

ఆకాశవాణికిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా అన్నారు ఆందోళనదారుల కార్యక్రమాలను సమర్థవంతమైన తర్కతో తిప్పికొట్టటంద్వారా ప్రభుత్వంతిప్పికొట్టింది. మామూలు ప్రజాజీవితానికి అంతరాయం కలగజేయాలన్న ప్రయత్నాలను విఫలం చేసిందని ఆయనన్నారు

వస్తువుల వ్యతిరేక ప్రచారంద్వారా ప్రభుత్వాన్ని స్థంభింపజేయాలని ఆందోళనకారులు ప్రయత్నించారు అయితే పూర్తిగా విఫలమయ్యారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం వస్తువుల సమృద్ధి పెద్ద ఎత్తున జరిగాయని ఆయన చెప్పారు

ఆందోళన వల్ల అనేక అవరోధాలు కలిగినప్పటికీ భూసంస్కరణలను అమలు పరచేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున కార్యక్రమాన్ని చేపట్టింది గత 8 మాసాలలో షెడ్యూల్డు జాతులవారికి భూమిని పంపిణీ చేయటంలో మంచి పురోగతిని సాధించింది షెడ్యూల్డు కులాలు, జాతులు, ఇతర వెనుకబడిన తరగతులవారికి రుణ బకాయిలను పూర్తిగా రద్దుచేసేందుకు అనేక శాసనాలు చేసింది అని ఆయన తెలిపారు.

ప్రజల ఇబ్బందులు ప్రభుత్వానికి పూర్తిగా తెలుసు అక్రమ విద్యుత్ వెలికితీత, సక్రమ పంపిణీ తదితర చర్యలద్వారా ధరలను తగ్గించేందుకు పాలనా సంబంధమైన చర్యలు తీసుకోవాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం పుంది పాలనా యంత్రాంగంలో అవినీతిని అరికట్టేందుకు కూడా చర్యలు తీసుకోవటం జరిగింది. కొంది కాలంలోనే 300 మంది అధికారులను సస్పెండ్ చేయటం జరిగింది అని ఆయనన్నారు

అక్రమ విద్యుదారులు, బ్లాక్ మార్కెటీర్లు, స్మగ్లర్లు, అవినీతి అధికారులకు వ్యతిరేకంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నది ఇదే సమయంలో అందోళన కారులు కూడా తమ కార్యకలాపాలను తీవ్రతరంచేసి ప్రభుత్వం దృష్టిని ప్రక్కకు మళ్ళించేందుకు ప్రయత్నించడంవల్ల శ్రీ గఫూర్ విచారాన్ని వ్యక్తం చేశారు

కాంగ్రెస్ ప్రతిఘటన

బీహార్ శాసనసభ రద్దుకు జయప్రకాశ్ నాయకత్వాన జనసంఘర్ష సమితి జరుపుతున్న ఆందోళనకు పాట్నాలో కాంగ్రెస్ పార్టీ ప్రతిఘటనను ప్రారంభించింది.

దక్షిణ పాట్నాలో జరిగిన ఒక బహిరంగ సభలో బీహార్ పార్టీ మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌లఖన్ సింగ్ యాదవ్ (ఎం.ఎల్.ఎ.) ప్రసంగిస్తూ కళాశాల పాఠశాలల బహిష్కరణ, పార్టీ రహిత ప్రజాస్వామ్యం, శాసనసభ రద్దు దిమాండ్లు పూర్తిగా ప్రజాస్వామ్య వ్యతిరేకమైనవని విమర్శించారు

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనను పూర్తిగా వ్యతిరేకించవలసిందిగా ఆయన కోరారు

ధరల అదుపు, నిరుద్యోగ, అవినీతి నిర్మూలనకు నిర్దిష్ట సూచనలను కాంగ్రెస్ నాయకత్వం ఎల్లప్పుడు ఆహ్వానిస్తుంది ఈ సూచనలు చేయటానికి బదులుగా ప్రస్తుతం ఆందోళనను నిర్వహిస్తున్నవారు ప్రజాస్వామ్యాన్ని బాధ చేయటానికి ప్రయత్నిస్తున్నారని ఆయనన్నారు

కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు శ్రీ శంకర్‌దయాల్‌సింగ్ ప్రసంగిస్తూ, బీహార్ అసెంబ్లీ రద్దువల్ల ఒక్క సమస్య కూడా పరిష్కారం కాదన్నారు

కేదార్ పాండే సభను భగ్నం చేసేందుకు యత్నం

తూర్పు చంపారన్ జిల్లా వర్కటియాగంజ్‌లో రాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీకేదార్‌పాండే, ఇంకా పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రసంగిస్తున్న బహిరంగ సభను భగ్నం చేసేందుకు నేడుకొందరు యువకులు ప్రయత్నించారు

తూర్పు పశ్చిమ చంపారన్ జిల్లాల పర్యటనను ముగించుకొని శ్రీ కేదార్‌పాండే నేటిరాత్రి పాట్నా వచ్చారు అయితే యువకులను పోలీసులు తరిమివేశారని అనంతరం బహిరంగసభకొనసాగిందనిఆయనచెప్పారు

చంద్రశేఖర్‌పై తీవ్ర విమర్శ

ఈ నెల 6 వ తేదీన పాట్నాలో సత్యాగ్రహులపై లాఠీచార్జి జరిపి జయప్రకాశ్‌ను గాయపరచినందుకు బీహార్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రకటన చేసినందుకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గంలో శ్రీ చంద్రశేఖర్(యం.పి.)పై తీవ్రవిమర్శ వచ్చింది.

శ్రీ చంద్రశేఖర్ బీహార్ ప్రభుత్వాన్ని బండిస్తూ చేసిన ప్రకటన పార్టీకి తీవ్ర హాని కలిగించిందని, శ్రీ చంద్రశేఖర్ ఇటువంటి ప్రకటన చేయటం దురదృష్టకరమని శ్రీ హర్షదేవ్ మాలవీయా అన్నారు.

ప్రధానితోజయప్రకాశ్ చర్చల అవకాశాలు

కాంగ్రెస్ అధ్యక్షుని వివరణ

పాట్నా నవంబరు 10

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ వద్దకు ప్రతినిధిని పంపించిన సంగతి తనకు తెలియదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి కె బారువా నేడిక్కడ అన్నారు

పాట్నా విమానాశ్రయంలో విలేకరులు ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీమతి గాంధీ, శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ మధ్య మరో సమావేశానికి శ్రీ చంద్రశేఖర్ లేక మరొకరు ప్రయత్నిస్తున్నట్లు పత్రికలలో వచ్చిన వార్తలుకూడ కాస్త చూడలేదన్నారు

అయితే అటువంటి సమావేశం అవకాశమున్నాయా అన్న విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ పార్లమెంటరీ వ్యవస్థలో చర్చల అవకాశాలను ఎవరైనా ఏ విధంగా త్రోసిపుచ్చగలరని ఎదురు ప్రశ్న వేశారు

బీహార్ మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ పుకార్లపై వ్యాఖ్యానించేందుకు శ్రీ బారువా నిరాకరించారు

ఢిల్లీ నుండి ఇక్కడకు వచ్చిన సందర్భముగా ఆయనకు విమానాశ్రయంలో ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్, పి. సి. సి అధ్యక్షులు శ్రీ నీలకాంత్ కేసరి తదితరులు స్వాగతం చెప్పారు.

జయప్రకాశ్ నారాయణ ఉద్యమాన్ని ప్రతిఘటించేందుకు జరిగే కాంగ్రెసు పార్టీ ప్రదర్శనకు నాయకత్వంవహించేందుకుగాను శ్రీ బారువా రాంచీ బయలుదేరి వెళ్ళారు.

బీహారు పర్యటనకు ప్రతిపక్ష పార్టీల బృందం

న్యూఢిల్లీ నవంబరు 10

బీహార్‌లో పరిస్థితిని పరిశీలించటానికి పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకుల బృందం ఈ వారంలో అక్కడికి వెళ్ళనున్నది

ఈ నిర్ణయం నేడు ఇక్కడ జరిగిన ప్రతిపక్ష నాయకుల సమావేశం చేసింది

పచ్చే మంగళవారం సాయంత్రం పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకుల బృందం పాట్నాకు బయలుదేరగలదని పత్రికల వారితో మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిర్మయబసు అన్నారు

కమ్యూనిస్టుపార్టీ తరపున ప్రతినిధి వర్గంలో శ్రీ ఇంద్రజిత్‌గుప్తా వుంటారని ప్రతిపక్ష నాయకుల సమావేశం నిర్ణయాన్ని ఆయన అంగీకరించారని శ్రీ బసు అన్నారు

ప్రతినిధి వర్గంలో ఇంకా జనసంఘ్, సంయుక్త సోషలిస్టు పార్టీ, ఆర్ యస్ పి వుంటాయి

ఈ ప్రతినిధివర్గం వాస్తవాలనుమాత్రమే తెలుసుకుంటుందనీఆందోళనలాంటిది జరిపే ఎటువంటి పుద్దేశంతో వెళ్ళటంలేదని ఆయన అన్నారు.

పాట్నాలో ప్రతినిధివర్గం శ్రీజయప్రకాశ్‌తో చర్చలు జరుపుతుందని ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు

శిఖరాగ్రంలో ఆంధ్రప్రదేశ్!

భోగస్ లఘు పరిశ్రమలలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానం, కాశ్మీర్ రెండవ స్థానంలోను ఉన్నాయి — వార్త.

అత్యవసర వస్తువుల చట్టంక్రింద మిగులు ధాన్యం స్వాధీనం

మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వు

భోపాల్, నవంబరు 10

ఉత్పత్తిదారులవద్ద మిగులుగా వున్న మొత్తం ధాన్యం బియ్యాన్ని అత్యవసర వస్తువుల చట్టం క్రింద స్వాధీనం చేసుకోవాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నేడు ఒక ఉత్తర్వు జారీ చేసింది

నేటి ఉదయం మధ్యప్రదేశ్ మంత్రి వర్గం సమావేశమై కేంద్ర ప్రభుత్వం ఆమోదం పొందిన తరువాత పై నిర్ణయం ప్రకటించింది

ఒక నోటిఫికేషన్‌ద్వారా జారీ చేయబడిన ఈ ఉత్తర్వు తక్షణమే అమలులోకి వస్తుంది.

వడ్లధర క్వింటాలుకు రు 80, బియ్యం ధర క్వింటాలుకు రు 118 నుండి రు 128 వరకు వుంటుందని ప్రభుత్వం ప్రకటించింది

ఉత్పత్తిదారులవద్ద గల మిగులు ధాన్యం, బియ్యం స్వాధీనం చేసుకునే అధికారం జిల్లా కలెక్టర్లకు యివ్వబడింది ఉత్పత్తి దారులకు పెద్ద మొత్తాలు అడ్వాన్సుగా యిచ్చి బహిరంగ మార్కెటుకు ధాన్యం రాకుండా అడ్డగిస్తున్న అక్రమ నిల్వదారులు, బ్లాక్‌మార్కెటీర్ల అక్రమ చర్యలను అరికట్టే అధికారం కూడ యివ్వబడింది

తమవద్ద మిగులుగావున్న ధాన్యంనిల్వల వివరాలను 24 గంటలలోగా రైతులు ప్రభుత్వానికి తెలియ జేయాలనీ, లేనిచో మిగులు నిల్వలను స్వాధీనం చేసుకోవటం జరుగుతుందనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికలవారిని తెలియ చేశారు

ఉత్పత్తి దారుని కుటుంబ అవసరాలకు సరిపోను ధాన్యం వుంచి మిగతా ధాన్యం స్వాధీనం చేసుకోవడం జరుగుతుందనీ కుటుంబ అవసరాలకు సరిపోయే ధాన్యాన్ని అంచనావేసే తుది అధికారం కలెక్టరుదేనని ఆ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు

జొన్నలు, సజ్జలను సేకరించటానికి కూడా గట్టిచర్యలు తీసుకోవాలనిమంత్రివర్గం నిర్ణయించింది జొన్నల సేకరణ లక్ష్యం రెండు లక్షల టన్నులు, సజ్జల సేకరణ లక్ష్యం పదివేల టన్నులు.

రాజధాని ఎక్స్‌ప్రెస్ రాబడి రు. 1.32 కోట్లు

కలకత్తా నవంబర్ 10

హౌరా-న్యూఢిల్లీ మధ్య నడిచే రాజధాని ఎక్స్‌ప్రెస్ వలన 1973 74 సంవత్సరంలో రు 1 32 కోట్లు ఆదాయం అయినదని తెలిసింది. ఈ సంవత్సరంలో హౌరా-న్యూఢిల్లీల మధ్య ఈ ఎక్స్‌ప్రెస్ 202 ట్రిప్పులు తిరిగింది.

ఒక కిలోమీటరు ట్రిప్పుకు సగటున రు. 49663 రాబడి లభించిందని, ట్రిప్పుకు రు 18500 ఖర్చు అయ్యిందని రైల్వే ప్రతినిధి ఒకరు తెల్పారు

అతివేగంగాపోయే ఈ ఎక్స్‌ప్రెస్‌ను 1969 మార్చి ఒకటో తేదీన ప్రవేశపెట్టారు హౌరానుండి న్యూఢిల్లీకి 16 గంటల 35 నిముషాల్లో, 1441 కి.మీటర్ల ప్రయాణం చేస్తుంది.

ఈ ఎక్స్‌ప్రెస్‌లో ఎయిర్ కండిషన్ స్లీపర్ బెర్తుధార్జి 1969 లో రు 800 అండేగి దాన్ని 1974 లో రు 850 కి పెంచారు

ప్రజావసర వస్తువుల ఉత్పత్తి పెంపు

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 9

ప్రస్తుతందేశంలో నెలకొన్న గంద్రగోళ ఆర్థిక పరిస్థితిని తొలగించుటకు ప్రజలు విరివిగా వినియోగించే వస్తువులను గరిష్టంగా ఉత్పత్తి చేయడమే మార్గమని నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలియ చేశారు

అతిభారత వస్తూత్పత్తిదారుల కేంద్ర కమిటీ సమావేశాన్ని ప్రారంభిస్తూ ద్రవ్యోల్బణంతోపాటు మాదిద్యంకూడా ఎర్పడి వుందని అన్నారు

ఇందుకు అనేక కారణాలు, నివారణోపాయాలు చెప్పబడుతున్నప్పటికి మూల పరిష్కార మేమిటంటే ఉత్పత్తులను పెంచడమేనని అన్నారు.

దేశ సౌభాగ్యానికి వ్యవసాయం ప్రధానమైంది గనుక వ్యవసాయ ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం వుందని అన్నారు.

గోదావరిలో బెల్లపు లారీ మునక

డ్రైవరు జాడతెలియనిస్థితి

రాజమండ్రి, నవంబరు 9

రాజమండ్రి గోదావరి రేవు మండి కొవ్వూరు వైపు ఫెర్రీపై ధాటవలసివున్న బెల్లంలోడు లారీ యీ నెల 7 వ తేదీన గోదావరి గట్టుమీద ఆగివుంది బ్రేకులు వట్టువడిలిన కారణంగా ఆ లారీ వల్లంలోకి జారి, గోదావరిరేవులో నిలబడివున్న ఎంటుమీదకి ఎక్కి, ఎంటు మీదవున్న మరో లారీని గుద్దుకుని గోదావరిలో డ్రైవరుతోసహా పడి మునిగిపోయింది

పై లారీ అనకాపల్లి నుండి ఇరవై ఒక్కవేల రూపాయల బెల్లంలోడుతో హైదరాబాదు వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది

లారీతోపాటు మునిగిపోయిన డ్రైవరు జాడ దొరకలేదు ఆ లారీ హైదరాబాదుకు చెందినదని, దాని నెంబరు ఎ డి టి 2090 అని, లారీ డ్రైవరు పేరు శ్రీ హుస్సేన్‌అలీ అని తెలిసింది.

ప్రప్రథమ ప్రేమలేఖ

కలకత్తా నవంబరు 10

మధ్యప్రదేశ్‌లోని రామ్‌గఢ్ కొండల్లోని ఒక గుహపై బ్రహ్మీలిపిలో చెక్కిన బండ పంక్తులు మనదేశంలోని మొట్టమొదటి ప్రేమ లేఖగా భావించబడుతున్నవి.

ఇది క్రీస్తు పూర్వము రెండవ శతాబ్దానికి చెందినదని ఇక్కడి పురావస్తు గ్రామ సీనియర్ అధికారి శ్రీ క్యాపలార్ చక్రవర్తి అన్నారు

ఒక యువ కవి దేవాలయంలో పనిచేసే దేవదాసికి తనను అంకితంచేసుకుంటున్నట్లు ఈ వాక్యాలు తెలియజేస్తున్నాయి

కవి దేవదాసి తన ప్రియురాలి అందిన దేవదాసి సుతనకతో తనకు గల ప్రేమ "శాశ్వతమైనది" అని వర్ణించాడు

భూసంస్కరణల చట్టం అమలుకు 100 ట్రిబ్యునళ్ళు

జ్యుడీషియల్ ఆఫీసర్ల సభలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, నవంబరు 10

వచ్చే సంవత్సరం జనవరి 1 తేదీనుండి అమలు జరపవున్న భూసంస్కరణల చట్టంకు సంబంధించిన కేసులను పరిష్కరించుటకు మున్సిఫ్ మేజిస్ట్రేట్లతో 100 ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని నేడిక్కడ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలియచేశారు

జ్యుడీషియల్ ఆఫీసర్ల అసోసియేషన్ ద్వితీయవార్షికసభను ప్రారంభిస్తూ క్రమేపీ ఈ ట్రిబ్యునల్స్ సంఖ్య 200 వరకు పెరుగుతుందని తెలిపారు

చట్టబద్ధమైన ట్రిబ్యునల్స్ ఏర్పాటుకు భూసంస్కరణల చట్టంలో అవకాశం కల్పించబడిందని, చట్టంఅమలు వల్ల వచ్చే వాదాలను ఈ ట్రిబ్యునల్స్ పరిష్కరిస్తాయని అన్నారు

న్యాయ వ్యవస్థను పరిరక్షించడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు ఎగ్జిక్యూటివ్ అధికారుల న్యాయవ్యవస్థపై వుండకుండా చూడటం జరుగుతుందని అన్నారు అదేవిధంగా న్యాయ వ్యవస్థ, ఎగ్జిక్యూటివ్ శెడ్యూల్డ్ కులాల విభాగాలు సమానమైన ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని అన్నారు

సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రసంగిస్తూ న్యాయ వ్యవస్థ నడ ప్రభుత్వం పనితీర్లపేమ దూషణకు గురవుతున్నదని, గ్రామ ప్రాంతాల్లో ఎగ్జిక్యూటివ్‌కు, న్యాయ వ్యవస్థకు ఘర్షణజరిగే పరిస్థితి నెలకొన్నదని అన్నారు

జిల్లాలో పనిచేసే న్యాయాధికారులకు సక్రమంగా చూడబడలేదని, వారు మన గడకు జిల్లాకలెక్టర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సివస్తున్నదని అన్నారు.

స్వాతంత్ర్యానికి పూర్వం జిల్లాస్థాయిలో న్యాయాధికారులు, కొంత అధికారులమధ్య వేతనాల్లో వ్యత్యాసం వుండేది కాదని, స్వాతంత్రం వచ్చినతరువాత ఈ వ్యత్యాస సృష్టింపబడిందని అన్నారు.

న్యాయ వ్యవస్థకు ప్రాధాన్యత దేశ ప్రయోజనాలదృష్ట్యా న్యాయ మూర్తులను గౌరవపూర్వకంగా చూచి ఎక్కువ వేతనాలు యివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వర్షాలకు తట్టుకొనే మట్టిగోడల పూత

న్యూఢిల్లీ, నవంబరు 10

భారీ వర్షాలు కురిసినా గ్రామాల్లో మట్టితో కట్టిన ఇళ్ళగోడలు పడిపోకుండా నున్నంలాగా ఒక పదార్థాన్ని పూసి నివారించవచ్చును

యూరోప్‌లోని కేంద్ర భవనాల పరిశోధన సంస్థ యీ పదార్థాన్ని కనిపెట్టింది

అస్బెస్టస్, కిరోసిన్‌తో తయారు చేయబడిన ఈ ద్రావణాన్ని గోడలమీద పల్లపరచి వుంటుంది.

గ్రామ పంచాయతీల్లో నులువుగా తళ్ళమయ్యే క్రిమి సంహారక మందులను పల్లే స్ప్రేయర్స్‌ద్వారా దీనిని పల్లపచ్చును

ఇద్దరు మనుష్యులు రోజుకు 200 చదరపు మీటర్ల గోడమీద ఈ ద్రావణాన్ని నులువుగా పల్లపచ్చునని కేంద్ర భవనాల పరిశోధన సంస్థ తెలియచేసింది ఒక చదరపు మీటరుకు రు 1.30 పైసలు ఖర్చు అవుతుందని కూడా వారు తెల్పారు

ఇలా ద్రావణాన్ని పల్లిన గోడలు ముదురు బూడిదరంగుతో వుంటాయి అవసరమైతే ఈ గోడలకు మన్నుంతూడా వేసుకోవచ్చును.

వెదురుతో భవనాలనిర్మాణం

దెహరాడూన్‌లో అటవీ పరిశోధనా సంస్థ సిమెంట్ కాంక్రీట్‌లో ఉక్కుకు బదులుగా వెదురు వుపయోగించి 40 భవనాలను నిర్మించింది

ప్రస్తుతం ఈ భవనాలను వివిధ వాతావరణ పరిస్థితుల్లో పరీక్షించడం జరుగుతుందని అటవీ పరిశోధనసంస్థ అధికారి శ్రీ ఎస్ ఎస్ బజాజ్ తెలిపారు.

సిమెంటు కాంక్రీటులో వెదురును వుపయోగించి దూలాలు, ఎలకలు బిందాల్సు, పనిపేడ్సు విద్యుత్ స్తంభాలు లాంటివి తయారు చేయవచ్చునని ఆయన తెలిపారు.

కాంక్రీటులో వెదురు వాడకంపై 9 సంవత్సరాల పరిశోధన అనంతరం కాంక్రీటులో వున్న నీటిని వెదురు పీల్చుకొని, ఉబ్బడం చేత కాంక్రీటులో పగుళ్ళు వస్తున్నట్లు తేలిందని దీనిని నిరోధించడానికై వెదురుకు నీట నిరోధక పూత పూయడం జరుగుతున్నదని తెలిపారు

భూకంపం

రిమా నవంబర్ 10

పెరూలో నిన్న తీవ్ర భూప్రకంపనలు సంభవించాయి అయితే నష్టాలు జరిగినట్లు ఎక్కడనుండి వార్తలు రాలేదు

సోవియట్‌కు శ్రీలంక ప్రధాని

కొలంబో, నవంబరు 10

శ్రీలంక ప్రధాని సిరిమావో బండారు నాయకే సోవియట్‌లో వారం రోజులు అధికార పర్యటనకై నేడు యిక్కడి నుండి బయలు దేరారు.

అసియాలో భద్రత, కొత్త రంగాలలో ఆర్థిక సహకారంపై సోవియట్‌నాయకులతో ఆమె చర్చిస్తుందని తెలియవచ్చింది

బండారునాయకే బృందంలో ఆమె కుమారుడు అమరబండారునాయకే వున్నారు సోవియట్ పంపిన ఇల్యూషిన్ 18 లో ఆమె వెళ్ళారు.

లూనా పనికి అంతరాయం

మాస్కో, నవంబరు 10

ఇటీవల ప్రయోగించిన లూనా 23 గత బుధవారం తుంగభద్రపై దిగిందనీ దాని పనికి అంతరాయం కల్గిందనీ సోవియట్ యూనియన్ నేడు ప్రకటించింది

అక్టోబరు 23 న ప్రయోగించిన తాలూనా గత బుధవారం పసిఫిక్ సముద్రం దక్షిణ ప్రాంతంలోని అతి ఎగుడుదిగుడుగా వున్న ప్రాంతంలో దిగిందనీ అందువల్ల తంద్రోపరితలంపై మట్టిను సేకరించే యంత్రం దెబ్బతిన్నదని టాస్ ప్రకటించింది.

త్వరలో హంగరీ ప్రధాని భారత్ పర్యటన

బుడాపెస్ట్, నవంబరు 10

హంగరీ ప్రధాని జీనోపోక్ త్వరలోనే భారత్‌లో అధికారయుతంగా పర్యటిస్తారని హంగరీ వార్తా సంస్థ నేడు తెలియజేసింది.

ప్రధాని శ్రీమతి గాంధీ ఆహ్వానంపై ఆయన పర్యటించ నున్నారు ఆయన భార్యాసు కూడా వందర్శిస్తారు

జె. పి. అరెస్టుకై డిమాండ్

మద్రాసు నవంబరు 10

బీహార్‌లో ఆందోళనను నడుపుతున్న శ్రీ జయప్రకాశ్ నారాయణను భారత రక్షణ చట్టంక్రింద అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు యిక్కడి డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద యూత్ కాంగ్రెస్ వారు నిరాహార దీక్ష చేశారు.

జనగామలో గూండాల అరెస్టుకై డిమాండ్

కామారెడ్డి, నవంబరు 9

నిజామాబాద్‌జిల్లా కామారెడ్డి తాలూకా జనగామలో నవంబరు 2 వ తేదీన శ్రీ కూర్మహళ్లిపై భూస్వాముల గూండాలు జరిపిన దాడిని, తాలూకా కమ్యూనిస్టు సమితి నాయకత్వాన 4 వ తేదీన జనగామలో జరిగిన బహిరంగసభలో పలువురు నాయకులు ఖండించారు

బహిరంగసభకు ముందు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది

భూస్వాముల గూండాలు మాలిపటేలు, గోవిందరెడ్డి పాపిరెడ్డి నారాయణరెడ్డి, రాంరెడ్డి, రామయ్య,కాశీరెడ్డి, చిన్నాలయ్య, రంగయ్య తర్రెమైసయ్య, దొంగ రాజయ్య, బ్యాగరి ఎల్లయ్య, అగ్గి రామయ్య మొదలగు గూండాలు కూర్మహళ్లిపై జరిపిన దౌర్జన్య కాండను రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ కె యార్ మహేంద్ర, ఎం ఎల్ సి. ప్రసంగిస్తూ తీవ్రంగా ఖండించారు.

ఈ పోటనను పురస్కరించుకుని భూస్వాములవద్ద బీపీపేట పనిన్ స్పెక్టరు లంచం తీసుకుని. అమాయక ప్రజలను కొట్టిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే విచారణజరిపి బీపీపేట పనిన్ స్పెక్టరును భర్తరపు చెయ్యవలసిందిగాను, వెంటనే భూస్వాముల గుండాలను అరెస్టుచేసి శిక్షపెట్టవలసిందిగాను జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గోవిందరెడ్డి, తాలూకా కమ్యూనిస్టుసమితికార్యదర్శి శ్రీఉమాశంకర్ డిమాండ్ చేశారు

చురుకుగా ధాన్య సేకరణ

న్యూఢిల్లీ నవంబరు 10

ఖరీఫ్ పంట ధాన్యపు లభ్యత గావడంతో సేకరణ కార్యక్రమం పుంజుకొన్నదని సంస్థ వర్గాలు తెలియచేశాయి

అఖిల భారత స్థాయిలో రోజుకు 17, 18 వేల టన్నుల ధాన్యం సేకరించబడుతుందని తెలిపారు.

జమ్మూ కాశ్మీర్‌లో సేకరణకార్యక్రమం ప్రారంభించిన మొదటి పది రోజుల్లోనే సేకరణ లక్ష్యంగా నిర్ణయించిన 4 లక్షల క్వింటాళ్ళ ధాన్యంలో 40 శాతం సేకరణ జరిగింది

ఈ సంవత్సరం రైతులనుండి నేరుగా ఆహార సంస్థ ధాన్యాన్ని సేకరించడానికి పూనుకొన్నది.

కొత్త వరివంగడాలు రూపకల్పన

బాపట్ల, నవంబరు 10

అధిక దిగుబడి నిచ్చే రెండు కొత్త వరివంగడాలను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించింది గత శుక్రవారం ఒక విలేకరి సమావేశంలో యూనివర్శిటీ రిసెర్చి డైరెక్టర్ డాక్టర్ ఎ అప్పారావు ఎక్స్‌టెన్షన్ డైరెక్టర్ డాక్టర్ అడివిరెడ్డి అన్నారు

ఇవన్నీ అక్కుబుగా పిలువబడుతున్న వరి ధాన్యం స్థానాన్ని కొత్తగా కనుగొన్న వంగడాలు నెం 8002 మరియు నెం 8089లు ఆక్రమిస్తాయని వారు తెలిపారు ఈ కొత్త వంగడాలవల్ల వరి పంటలో గొప్ప మార్పు కన్పిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర

1974 నవంబరు 11 సోమవారం

రోగం-చికిత్స

దేశ ఆర్థిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న రుగ్మతలు గురించి సరియైన నిర్ధారణ జరగాలి చికిత్సా విధానం దానిపై ఆధారపడి ఉండాలి రోగం ఒకటి మందు మరొకటైతే రోగి మిగలడు

దేశ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలో పడిందని లబో దిబో మంటూ మరిన్ని సౌకర్యాలు పొందేందుకు గుత్త పెట్టుబడి దారులు చేస్తున్న విద్రోహ ప్రయత్నాలు చూస్తూంటే దేశం ఏమైనప్పటికీ తమ సంచులు అక్రమార్జనలతో నిండాలని దురాశతప్ప మరొకటేమీ వారికిపట్టలేదనేదిస్పష్టం బ్యాంకురుణ సౌకర్యాలు లభ్యంకావటంలేదని కనుక ఉత్పత్తి పడిపోతూందనే అబద్ధాన్ని గుత్త పెట్టుబడిదారులు ప్రచారంలో పెట్టారు రిజర్వు బ్యాంకు గవర్నరు అమధ్యన ప్రసంగిస్తూ బ్యాంకు రుణం లభ్యం కానందున ఉత్పత్తి తగ్గించవలసిన స్థితి ఏ పరిశ్రమకు ఏర్పడలేదని స్పష్టం చేశారు

గుత్తపెట్టుబడిదారులు తమ లాభార్జన వేటలో ఉత్పత్తిని ఉద్దేశపూర్వకంగా తగ్గించి వేస్తున్నారు ఆ విధంగా కృత్రిమ కొరతను సృష్టించి, ధరలను పెంచటంద్వారా అక్రమంగా అపార లాభాలను పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. రెండవ ముఖ్య విషయమేమంటే వస్తువుల ధరలు అసాధారణంగా పెరిగినందున ప్రజల కొనుగోలు శక్తి క్షీణించి నారం భించింది కనుక ప్రజలు అత్యవసరమయిన వాటిని కూడ కొనుగోలుచేసే స్థితిలో లేరు ఆ మేరకు సరుకు అమ్ముడుకావటం లేదు దీనికి ప్రధాన కారణం వస్తువుల ధరలను కృత్రిమంగా పెంచి విపరీతమైన లాభాలను ఆర్జించాలనే గుత్తపెట్టుబడి దారుల దుర్దాహంతప్ప మరేమీకాదు

మొన్న భారతి వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షుడు శ్రీ కె కె బిర్లా తన ప్రసంగంలో ప్రభుత్వం ఇస్తున్న రాయితీలకు స్వాగతం పలుకుతూ ఉత్పత్తి పెరుగుదలకుగాను మరిన్ని సౌకర్యాలను అర్థిస్తున్నాడు ఆర్థిక రంగంలో ప్రభుత్వం మితవాద మొగ్గును శ్లాఘించాడు కాని అక్రమ లాభాలు, దొంగ డబ్బు ప్రస్తావనే లేదు గత రెండు మూడు సంవత్సరాలలో జౌళి మిల్లులు అనూహ్యమైన లాభాలను ఆర్జించాయి. ఇప్పుడు ఉత్పత్తి తగ్గించి లాభాల రేటును కాపాడుకోవాలనే నీచ యత్నాన్ని ప్రధాని ఇందిరాగాంధి సైతం మొన్న అహ్మదాబాద్ ప్రసంగంలో విమర్శించారు దొంగ డబ్బు, సరకు అక్రమ నిల్వలు, అధిక లాభార్జన కారణంగానే మన దేశంలో ధరలు చుక్కలంటుతున్నాయి.

గుత్త పెట్టుబడుల పట్టు దెబ్బతీయకుండా, దొంగ డబ్బు చెలామణి అరికట్టకుండా, నిత్యావసర వస్తువుల ఉత్పత్తి, పంపిణీని జాతీయం చేయకుండా ధరలను అదుపులో పెట్టటం అసాధ్యం. ప్రజల కొనుగోలు శక్తిని కాపాడటం అంతకంటే అసంభవం అట్టి వ్యవస్థా గత మాస్పులు ఒక్కటే నేటి ఆర్థిక రుగ్మతలకు సరియైన చికిత్స

చెరకుటన్ను తాత్కాలిక ధర రు.120: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, నవంబరు 9

రాష్ట్రంలోని ఎంపదార ఫ్యాక్టరీలన్నీ తమ్ము చెరకుకు తాత్కాలిక ధరగా రు 120 చెల్లించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

చెరకు ధరను అంతిమంగా నిర్ణయించిన అనంతరం ఈ తాత్కాలిక ధరను సర్దుబాటు చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రకటన లో తెలిపారు

ఫ్యాక్టరీల ఉత్పత్తి దార్ల మధ్య వాటా మొత్తాన్ని అప్పటికంగా అమలు పరచేందుకు రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

కమిటీలో ప్రభుత్వ, ఉత్పత్తిదార్ల, ఫ్యాక్టరీల ప్రతినిధులు ఉంటారు

దక్షిణాదిలో రంగు ఫిలిం కొరత

మద్రాసు, నవంబరు 9

నెగిటివ్, పాజిటివ్ ఫిలింల కొరతవల్ల దక్షిణ భారత దేశంలో రంగు ఫిలింల ఉత్పత్తి బాగా దెబ్బతిన్నది

కేంద్రానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులుచేసినా పరిస్థితి పరిష్కరించకపోయారు పడి లేదని దక్షిణ భారత ఫిలిం డాంబర్ అధ్యక్షుడు శ్రీ వి సి సుబ్రమణ్యం వేదికపైన ఎత్రికా గోష్ఠిలో చెప్పారు. ప్రస్తుత దుస్థితికి బాధ్యత అంతా పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలోఉన్న హిందుస్తాన్ ఫొటో ఫిలిమ్స్దే నన్నారు దీనివల్ల దక్షిణాదిలో అనేక వందల చిత్రాల విడుదల ఆలస్యమైందన్నారు.

బొంబాయి, నవంబరు 9

ముఖ్యమంత్రి మంత్రివర్గంలో ఇటీవల చేర్చుకొబడ్డ మంత్రులు చేసు ప్రమాణ స్వీకారం చేశారు.

అన్నార్తుల వలసలు

మధ్యప్రదేశ్ లో పేదరైతుల, వ్యవసాయ కార్మికుల దురవస్థ

భోపాల్, నవంబరు 9

దుర్భర కరువు పరిస్థితులు నెలకొన్న మధ్యప్రదేశ్ తూర్పు ప్రాంతం నుంచి వేలాది పేద రైతులు, వ్యవసాయ కార్మికులు చీమల దాడుల్లా వలసబయిపోతున్నారని స్వయంగా అధికార ప్రకటనలే తెలుపుతున్నాయి

రతీక్షపూర్ ప్రాంతంనుంచే వేలాది మంది గ్రామీణులు పస్తైడన్నం కోసం వలసలు పోయారని అధికార ప్రకటనలో వెల్లడించారు

ధాన్యాగారంగా పేరుపడిన రతీక్షపూర్ ప్రాంతం ప్రజలు ఇప్పుడు కరువు కాటు కాలతో అల్లాడిపోతున్నారు

రాష్ట్రమంతటా జరీప్ పంటలు పండ లేదు. 60 వేల గ్రామాలు కరువు కు గురయ్యాయి

ముఖ్యంగా తూర్పు ప్రాంతంలో, వీరక మైన కరువు పరిస్థితులేర్పడ్డాయి.

పేదరైతుల దురవస్థలు

ప్రభుత్వం అరకొరగా చేపట్టిన సహాయ కార్యక్రమాలవల్ల పెద్ద ఉద్యోగమేమీలేదు వేలాదిమంది రైతులు తమదగ్గరున్న చిన్నా పెద్దా సామాన్లు అమ్ముకుని అనాదలుగా వీధులో అడుక్కుతింటున్నారని యు ఎన్ ఐ. విలేకరి రాస్తున్నాడు. ఇటీవల ప్రభుత్వం జరిపిన సర్వేలో లక్షణమే ఓ 10 లక్షల మందికి ఏదో ఒక పనిచూపవలసిన పూర్తి అవసరం వున్నదని వెల్లడించాడు

అస్సాంలో 426 మంది మృతి

గౌహతి, నవంబరు 9

"సరైన ఆహారం లేకపోవటంవల్ల" రాష్ట్రంలో 426 మంది మరణించారని అస్సాం ప్రభుత్వం ఒప్పుకుంది.

ఈ మరణాలకు అకాల కారణం కాదనీ కరువు ప్రాంతాల్లో సరైన తిండిలేక అనేక వ్యాధులు వస్తున్నాయనీ గత సాయంత్రం ఒక ప్రకటన తెలిపింది

టోక్యో జలసంధిలో నౌకల ఢీ: 29 మంది దుర్మరణం

టోక్యో, నవంబరు 9

టోక్యో జలసంధిలో రెండు నౌకలు, జపాన్ టాంకర్ ఢీ కొనడంతో నౌకలో 29 మంది నిద్రించి వున్నారు

రెండూ ఢీ కొన్న మూరుగంటల తర్వాత టాంకర్లో బ్రహ్మాండమైన పేలుడు జరిగింది అందులోని ఇద్దరు మరణించారు మొత్తం 33 మందిని రక్షించడం సాధ్యమయింది వారిలో ఆరుగురు గాయపడ్డారు

అంతర్జాతీయ వాణిజ్య అంక్షల తొలగింపు

ప్రపంచ ఆహార మహాసభలో వర్ధమాన దేశాల తీర్మానం

రోమ్ నవంబరు 10

అంతర్జాతీయ వాణిజ్యానికి సంబంధించి యిప్పటికే వున్న అంక్షలను తొలగించేందుకు నిర్దిష్ట కాలపరిమితి నిర్ణయించే లక్ష్యంతో సంప్రతింపులను అంతర్జాతీయ సంస్థలు నిర్వహించాలని ఒక ముసాయిదా తీర్మానంలో వర్ధమాన దేశాలు కోరాయి

ఈ తీర్మానానికి తుదిరూపు మిచ్చేందుకు గాను ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న ఆహార మహాసభను వాయిదా వేయాలని వర్ధమాన దేశాలు డిమాండ్ చేశాయి. ఈ డిమాండ్‌ను సోవియట్ యూనియన్, చైనాలు బలపరిచాయి

అయితే సమావేశాన్ని వాయిదా వేయటాన్ని, అనటు యిటువంటి తీర్మానంపై తర్పించటాన్ని అమెరికా, పశ్చిమ యూరప్ దేశాలు వ్యతిరేకిస్తున్నాయి.

పారిశ్రామికదేశాల మార్కెట్లలో వర్ధమాన దేశాల ఆహార, వ్యవసాయ ఉత్పత్తులకు మరింత మార్కెట్ సంపాదించేందుకు వర్ధమానదేశాల తీర్మానం ఉద్దేశించబడింది

దేశ సుస్థిరతకు బీహార్ తరహా ఆందోళనల ముప్పు

న్యూఢిల్లీ, నవంబర్ 9

బీహార్ ఆందోళనలవంటివి, దేశ సుస్థిరతకు ముప్పుతెస్తాయనీ, వాటి పరిణామాలు ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ ప్రధాని శ్రీమతి గాంధీ నేడిక్కడ అన్నారు.

పార్లమెంటు శీతాకాలసమావేశాల ప్రారంభ సందర్భంగా కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని ఈ విధంగా పేర్కొన్నారు.

ఆర్ ఎస్ ఎస్, ఆనందమార్గ వంటి అనేక రకాల శక్తులు బీహార్ ఆందోళనలో చేతులు కలుపుతున్నాయంటే అది తనను కూలదోయడానికేనన్నది స్పష్టమేనన్నారు

అవినీతి నిర్మూలనకు ఈ ఆందోళన పరిమితమైందికాదని అందరికీ తెలిసిందే అనటు కాంగ్రెస్‌పార్టీ సంపర్కాలను కోరుకోదు కానీ ఒత్తిడికురికి శే కాంగ్రెసూ, ప్రభుత్వమూ ఈ సవాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అన్నారు

మహాత్మా గాంధీ హత్య వెనుకనున్న శక్తులు బీహార్ ఆందోళనలో చేరడాన్ని బట్టి వారి ఉద్దేశాలేమిటో గమనించాలి. అన్నిటికంటె ప్రమాదకరమైన ప్రధాన మేమంటే అది దేశ సమగ్రతకు నష్టం కలిగించిందన్నారు.

జయప్రకాశ్ తెచ్చిన ప్రత్యామ్నాయ వార్తలు ప్రస్తావిస్తూ గందరగోళం జనం ఒకరినొకరు తోసుకోవడమే. అలాంటివారే పోలీసులు ఆయనను రక్షించడానికి యత్నిస్తున్నట్లు పొరబాటు సృష్టించారు అన్నారు.

స్మగ్లర్లు, దొంగనిల్వదార్లపై ప్రభుత్వ తర్జనభర్జనల వల్ల ద్రవ్యోల్బణం తగ్గినట్లు, ధరలు పడిపోయినట్లు ప్రధాని చెప్పారు

ప్రొక్యూర్‌మెంట్ ధర పెంచుకై కొన్ని రాష్ట్రాలు కోరడం సరైనది కాదన్నారు బారత్ ఇంకా ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకుంటున్నదన్న విమర్శను ప్రస్తావిస్తూ యూరప్ దేశాలూ, జపాన్ తమ ఆహార అవసరాల్లో 41 శాతం దిగుమతి చేసుకుంటూ వుండగా మనం 2 శాతం మాత్రం దిగుమతి చేసుకుంటున్నామన్నారు

పార్లమెంటు సమావేశంలో ప్రతిపక్షాలు తీసుకువస్తున్న అవిశ్వాస తీర్మానంవల్ల కాంగ్రెస్ సభ్యులుజాగ్రత్తవహించాలన్నారు

ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. అయితే ఓట్లనుబట్టి ప్రాతినిధ్యం ఇవ్వే సమస్య లేదన్నారు.

జయప్రకాశ్‌తో చంద్రశేఖర్ భేటీ

పాట్నా, నవంబరు 9

నేడు ఢిల్లీనుంచి వచ్చిన కాంగ్రెస్ ఎం పి. శ్రీ చంద్రశేఖర్ ఇక్కడ జయప్రకాశ్ నారాయణ్‌తో అరగంటసేపు చర్చించారు.

కార్మిక మంత్రికి మెమొరాండం

భద్రాచలం పాపు ఎంప్లాయీస్ యూనియన్ చే

భద్రాచలం, నవంబరు 4

రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీమతి అంజయ్య గత నెల 12 వ తేదీన ఇక్కడికి వచ్చి నప్పుడు స్థానిక పాపు ఎంప్లాయీస్ యూనియన్ తరపున మెమొరాండం అందజేశారు మెమొరాండం అందచేసిన ప్రతినిధి వర్గానికి యూనియన్ కార్యదర్శి శ్రీ బి వి జగదీశ్వర్ రావు, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎలూరి శ్రీనివాసరావు నాయకత్వం వహించారు

కార్మిక చట్టం ప్రకారం పాపు ఉద్యోగులకు జీతాలు యివ్వాలని ప్రతి ఆదివారం వేతనం యివ్వించాలని మెమొరాండంలో కోరారు చట్టం ప్రకారం అన్ని సౌకర్యాలు ఏర్పాటుకు తర్వాత తీసుకుంటానని ప్రతినిధి వర్గానికి మంత్రి హామీ యిచ్చారు.

పంపులు బంద్

భద్రాచలంలో గత కొద్ది రోజులనుండి కుళాయిల నుండినీరు రావడంలేదు దీనితో ప్రజలు అతనే యిబ్బందులు పడుతున్నారు. నీటికోసం దాదాపు 4 వర్లాంగుల దూరంలో వున్నగోదావరినదికి ప్రజలు వెళ్ళవలసి వస్తున్నది అందుచేత కుళాయిల నుండి పుష్కలంగా నీరు సరవరా అయ్యేటట్లు చూడాలని వాటర్ వర్క్సు అధికారులను ప్రజలు కోరుతున్నారు.

శ్రీ లంబాడి రాములు మృతిపై మేనేజ్‌మెంట్ వివరణ

కొత్తగూడెం, నవంబరు 2

కొత్తగూడెం బొగ్గు గని కార్మికుడైన శ్రీ లంబాడి రాములు మృతి చెందినట్లు అక్టోబర్ 12 వ తేదీ విశాలాంధ్రలో ప్రచురితమైన వార్తపై సింగరేణి కాలరీస్‌కంపెనీ మేనేజ్‌మెంట్ ఈ విధంగా తెలియజేస్తోంది

అక్టోబర్ 8 న శ్రీ లంబాడీ రాములు ప్రమాదానికి గురయ్యాడు తీవ్రతమైన ప్రమాదానికి గురయ్యాడు తీవ్రతమైన రక్తస్రావంతో కాలరీస్ పెద్ద ఆస్పత్రిలో చేర్చబడ్డాడు మూడు సీసాల రక్తం కిచ్చింపబడింది అయినప్పటికీ అతను మరణించాడు అంతకంటే రక్తం ఎక్కించలేదన్న వార్త నిజంకాదు

13 మంది కార్మికుల అక్రమ తొలగింపు

టంగుటూరులో పొగాకు రీడ్రయింగ్ ఫ్యాక్టరీలో

ఒంగోలు, నవంబరు 8

ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకా టంగుటూరులోని ఆల్రైట్ టుబాకో ప్యాకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ రీడ్రయింగ్ ఫ్యాక్టరీ యజమాని కార్మికులకు కనీస కనీస సౌకర్యం కల్పించకపోగా, సంఘం పెట్టారన్న కోపంతో 13 మందికార్మికులను అక్రమంగా గత నెల 23 నపనికుండి తొలగించాడు

చట్ట వ్యతిరేకమైన యీ తర్క మరి కొందరిపై తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది

ఈ ఫ్యాక్టరీకి శ్రీయుతులు పమిడి అమరయ్య, టి శ్యామసుందరరావు (గుంటూరు), డి ఆంజనేయులు భాగస్తులని, 30 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది ఈ ఫ్యాక్టరీ యజమానులకు సంబంధించిన శ్రీ గూడూరు కోటయ్య, శ్రీ పమిడి కోటయ్యలకు కలుపుకాని మరికొన్ని పొగాకు కంపెనీలున్నాయి అందులో సుమారు 4000 మంది కార్మికులు పనిచేస్తున్నారు.

ఈ మొత్తం కార్మికులకు 1971 నుండి బోనస్సులు చెల్లించలేదు, తక్కువమంది కార్మికులకు లైసెన్సులు పొంది, ఎక్కువ మంది కార్మికులచే పనిచేయిస్తున్నారు ఇందు వల్ల మొత్తం కార్మికులకు ప్రావిడెంట్ ఫండు జమకట్టబడలేదు రికార్డులు సక్రమంగావుండవు (ఎరందీవ్ పేతనం తో పాటు)ఎవ్వరికీ యివ్వడం లేదు. మెలంతరబడి బట్వాడ చెల్లించడం అదివారాలు పని చేయించుట వరిపాటి అదనపు గంటలు పనిచేయిస్తూ వుంటారు. వేతనోర్డు ప్రకారం వేతనాలివ్వక అతక్రమించి వేతనాలు ఇస్తున్నారు. కార్మికులకు కావలసిన కనీస సౌకర్యములుకూడాకలిగించడం. పారిశ్రామిక చట్టాలను లెక్కచేయరు.

పైసమస్యలను చట్టబద్ధముగా రాబట్టుకొనుటకు ఫ్యాక్టరీ కార్మికులంతా సమావేశసంఘం నిర్మించుకొని ప్రకాశంజిల్లా పొగాకు కార్మిక సంఘంలో సభ్యులుగా చేరాడు ఫ్యాక్టరీ బ్రాంచి కమిటీని గతజూన్ 10 ఎన్నుకొన్నారు చట్టబద్ధముగా వారికి రావలసిన డిమాండ్లను రూపొందించు కుంటున్నారు.

కార్మికుల బక్కర కాపుండ అధికారులే అణగద్రొక్కాలనే దుష్ట తలంపుతో కార్మికులపై అనేక రకాల వత్తిడులు చేసిన యజమానులు అక్రమ శేసులు పెట్టించాడు రౌడీలు సమకూర్చాడు. ఎన్ని చేసినా కార్మికులు లొంగకపోవటంతో ఎలాటి హెచ్చరికగూడ లేకుండ చట్ట విరుద్ధముగా 13 మంది కమిటీ సభ్యులను గత నెల 23 న పని నుండి అక్రమంగా తొలగించాడు తొలగించబడిన కార్మికులు జిల్లాపొగాకు కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ మిడసల వెంకటసుబ్బయ్య, అధ్యక్షులు శ్రీ బి లక్ష్మయ్య నాయకత్వమున జిల్లాకలెక్టరుశ్రీనారాయణన్‌కు, జిల్లా పారిశ్రామిక సంబంధాల అధికారి అర్జీలుద్వారా యజమానుల అక్రమాలను తెలియపరిచారు అధికారులు న్యాయం కలుగజేస్తామన్నారు పారిశ్రామిక సంబంధాల అధికారి శ్రీ రాయల్‌రెడ్డి శేషును విచారిస్తున్నారు

జిల్లాలోని వేల కొంది పొగాకు కార్మికులు ఈ అక్రమ తర్జను ఖండించాలని, ప్రభుత్వాధికార్లు యిలాంటి యజమానులపై తీవ్ర తర్జన తీసుకొని కార్మికులకు రక్షణ ఉద్యోగ భద్రతను కలిగించవలసిందిగా జిల్లా పొగాకు కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మిడసల వెంకటసుబ్బయ్య కోరుతున్నారు.

రంగస్థల నటుని మృతికి సంతాపం

అక్కచవరం, నవంబరు 8

కొప్పూరు తాలూకా అక్కచవరం గ్రామంలో ఇటీవల ప్రముఖ కళాకారుడు శ్రీ మట్టా వెంకటేశ్వరరావు అధ్యక్షతన రంగస్థల నటుడు, ఉదయభాస్కర్ అర్టు థియేటర్ నిర్మాత శ్రీ చిక్కాల సత్యనారాయణ మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శ్రద్ధాంజలి ఘటించింది

గతనెల 28 వ తేదీన పాముకాటువల్ల శ్రీ సత్యనారాయణ మరణించారు.

సభలో నటులు కళాకారులు, పుర ప్రముఖులు శ్రీ సత్యనారాయణ కళాసేవను స్మరిస్తూ ఆయన మృతికి సంతాపాన్ని వ్యక్తంచేసి శ్రద్ధాంజలి ఘటించారు

అనంతరం గిరాంజలి నాట్యబృందం వారు 'వెంకన్న కావురం' నాటికను ప్రదర్శించారు

1975-76 లో నెల్లూరులో రెండవ రైల్వే అండర్ బ్రిడ్జి

నెల్లూరు, నవంబరు 2

నెల్లూరు (దక్షిణ) రైల్వేస్టేషన్‌వద్ద రెండవ రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాజెక్టు 1975-76 లో నిర్మించబడుతుందని దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ కె ఎస్ రాజన్ ప్రకటించాడు అప్రోచ్ రోడ్లతో పాటు బ్రిడ్జినికూడాఏకేసారిపూర్తిచేయాలని రాష్ట్రప్రభుత్వం అభ్యర్థించగా వుందని అన్నారు

ప్లాట్‌ఫారంలోకి మువ్వివర్ నీరు పరవ అయ్యేలా చూస్తామని కాకినాడ - తిరుపతిపాసింజర్‌మ పునరుద్ధరించే విషయం పరిశీలనలో ఉందని అన్నారు

నెల్లూరుజిల్లా రైల్వే వినియోగదారుల సంఘం తరపున కలుగజేయవలసిన సౌకర్యాలను పేర్కొంటూ ఒక జ్ఞాపిక సమర్పించారు

హిందూపురంలో చక్కెర ఫ్యాక్టరీ స్థాపనకై డిమాండ్

అనంతపురం జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ తీర్మానం

అనంతపురం, నవంబరు 9

అనంతపురం జిల్లా హిందూపురంలో చక్కెర ఫ్యాక్టరీ, బట్టల ఫ్యాక్టరీ నెలకొల్పవలసిందిగా జిల్లా కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ తీర్మానించింది

అక్టోబర్ 30, 31, నవంబర్ 1 వ తేదీలలో మహాసభ హిందూపురంలో కామ్రేడ్ పూలకుంట నాగిరెడ్డి నగర్‌లో జరిగింది

30 వ తేదీ ఉదయం 10 గంటలకు కర్నాటక కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ రామన్ బెండా ప్రతిష్టతో సభా కార్యక్రమం ప్రారంభమయింది శ్రీయుతులు టి రంగన్న, శ్రీమతి బి పార్వతమ్మ, శ్రీనివాసుల నాయుడు, గురుకాంతప్ప, నారాయణ స్వామి మహాసభ అధ్యక్షవర్గంగా ఎన్నికయారు మృత వీరులు కామ్రేడ్స్ చంద్రం, పూలకుంట నాగిరెడ్డి, ఓబుళేసు, బి జయలక్ష్మి, వి. శేషకృష్ణమీనన్‌ల మరణానికి సంతాపం తెలుపుడూ తీర్మానం ఆమోదించారు

మధ్యాహ్నం కేంద్ర కార్యవర్గ సభ్యులు శ్రీ పీలం రాజశేఖరరెడ్డి జాతీయ, అంతర్జాతీయ రాజకీయాలపై రాజకీయ రిపోర్టు ఇచ్చారు రిపోర్టు తర్వాత సభ్యులు అడిగిన ప్రశ్నలకు, పేలిచిన సందేహాలకు సమాధానాలు యిచ్చారు

31 తేదీ ఉదయం 8.30 గంటలకు జిల్లా కార్యవర్గం తయారుచేసిన కార్యక్రమాలపై నివేదికను శ్రీ ఏ యస్ శర్మ శ్రీమతి పార్వతమ్మ, శ్రీనివాసుల నాయుడు, జడ వీరారెడ్డి నారాయణస్వామి, వెంగమనాయుడు చర్చకు ప్రవేశపెట్టారు చర్చలో ఎక్కువ మంది ప్రతినిధులు పాల్గొనుటకు వీలుగా ప్రతినిధులను రెండు భాగాలుగా విభజించి, పార్టీ కార్యక్రమాలపైన, పార్టీ నిర్మాణం పైన రెండు కమిషన్‌ల ఆధ్వర్యంలో చర్చలు జరిపారు అనేక సవరణలు, సూచనలు చేశారు. తర్వాత నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు

సాయంత్రం 5 గంటలకు మహాసభ స్థలంనుండి పూరేగింపు జరిగింది సభకు హాజరైన ప్రతినిధులంతా పూరేగింపులో పాల్గొన్నారు వీరితోపాటు వివిధ గ్రామాలనుండి వచ్చిన రైతులు, కూలీలు పూరేగింపులో కదిలారు పూరేగింపుముందు భాగంలో తప్పెటలు, కొమ్ము వాయిద్యాలు, సుత్తి కొడవలి నృత్యం, విచిత్ర వేషాలు, ఎర్రజండాలతో 'హిందూపురంలో చక్కెర ఫ్యాక్టరీ, బట్టల ఫ్యాక్టరీ స్థాపించాలి భూసంస్కరణలు తక్షణం అమలుపరచాలి, అతివాద ప్రతిపక్ష తంత్రశక్తులపట్ల జాగ్రత్త వహించాలి మితవాద మతవాద శక్తుల కుట్రలను భగ్నం చేయాలి, ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించాలి' అని నినాదాలుయిస్తూ పూరేగింపు ముందుకు సాగుతూంటే హిందూపురం పట్టణంలోని ప్రజలంతా సంభ్రమాశ్చర్యాలతో తిలకించారు

బహిరంగసభ

తర్వాత బస్సుస్టాండులో జరిగిన బహిరంగసభకు జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ వడాశేవన్ అధ్యక్షత వహించారు ప్రధాన ఉపన్యాసకులయిన కామ్రేడ్ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం ఎన్నడూలేని తీవ్ర ఆర్థిక సంక్షోభానికి ధరలుపెరుగుదలకు ద్రవ్యోల్బణానికి ఆహార కొరతకు నిరుద్యోగం పెరిగి పేదరిగి దిగజారిపోవడానికి, అవినీతి అక్రమార్జన ద్వారా లక్షలు, కోట్లు గడించడానికి ప్రధాన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గత 26 సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారీ విధానంయొక్క దుష్ఫలితాలవల్లనే నేడు దేశం తీవ్రమయిన ఆర్థిక సంక్షోభానికి గురికావలసి వచ్చిందని చెప్పారు

నేటి ఆర్థిక సంక్షోభానికి ప్రధాన కారణాలయిన భూస్వామ్య విధానానికి, గుత్త కుటుంబాల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడకుండా కేవలం అవినీతిని వ్యతిరేకించాలని అనెండ్లీలను రద్దు చేయాలని మతవాద మితవాద వర్గాల సహాయంతో పోరాటం చేస్తున్న జయప్రకాశ్ ఉద్యమం ఏ విధంగా అభివృద్ధి నిరోధకమైనదో వివరించి, జయప్రకాశ్‌నారాయణ్ సిద్ధాంతాన్ని వేదోపదేశాన్ని చూసి మోసపోరాదనీ ఆ ఉద్యమం చాలా ప్రమాదకరమైనదని హెచ్చరించారు పార్టీ రహిత ప్రజాస్వామ్యమంటే ఏకవ్యక్తి నియంతృత్వానికి ఫాసిజానికి దారితీయడం జరుగుతుందని చెప్పారు.

నిత్య జీవితావసర వస్తువుల ధరలు కనివిని ఎరుగని రీతిగా పెరగడం, నిరుద్యోగం, వస్తువుల కొరత మొదలగునాటి వలన దేశప్రజల అసంతృప్తిని ఆసరాగా తీసుకొని మితవాద శక్తులు తమ విశ్వరూపాన్ని మరుగు పరచుకుని ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయని చెప్పారు

మార్క్సిస్టుపార్టీ దివాలాకోరు రాజకీయాలను వివరిస్తూ గుడ్డి కాంగ్రెస్ వ్యతిరేకతతో మితవాద శక్తులకు తోడ్పడే తమ రాజకీయ విధానాన్ని మార్చుకోవాలని, అతివాద ప్రజాతంత్ర శక్తుల ఐక్యతకు తోడ్పాటు ఇచ్చే విధానాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

తర్వాత శ్రీయుతులు వి శె. ఆదినారాయణరెడ్డి ఏ యస్ ప్రసంగించారు.

నూతన కార్యవర్గం

మధ్యాహ్నం ప్రతినిధుల సభలో రాష్ట్ర మహాసభకు ప్రతినిధులను, నూతన కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్న తర్వాత, 9 మందితో నూతన కార్యవర్గాన్ని ప్రధాన కార్యదర్శిగా శ్రీ వడాశేవన్, సహాయ కార్యదర్శిగా, శ్రీ పి. వెంగమనాయుడు శ్రీయుతులు ఏ ఎస్. శర్మ, యస్ ఎర్రపరెడ్డి, టి రంగన్న, వి టి. పకీరప్ప, పై వెంకటప్ప, వి. శె ఆదినారాయణరెడ్డి శ్రీనివాసులునాయుడు లను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

తీర్మానాలు

శ్రీశైలం ప్రాజెక్టును బహుళార్థ సాధక ప్రాజెక్టుగా నిర్మించి రాయలసీమ క్షామ నివారణకు కృష్ణానది నీటిని మళ్ళించాలని, హిందూపురంలో చక్కెర ఫ్యాక్టరీని, బట్టల ఫ్యాక్టరీని స్థాపించాలని తుంగభద్ర ఎగువ కాలువ రెండవ దశను పూర్తి చెయ్యాలని, ఉరవకొండలో నూలుమిల్లు స్థాపించాలని, నూలు మిల్లులను జాతీయంచేసి కంట్రోళ్ల ధరకు చేసేవారికి నూలు సరఫరాచేయాలని, నిరుద్యోగ నివారణకు రాయలసీమలో భారీ పరిశ్రమలను నెలకొల్పాలని వెనుక ఇచ్చిన తరగతుల విద్యార్థులకు రద్దుచేసిన హాస్టళ్ళనుతిరిగితెరవాలని పెట్టుపాంతాలలో దాపుల ప్రాజెక్టు ఎత్తకాల్వ ప్రారంభించాలనీ భూసంస్కరణలను తక్షణం అమలు పరచాలనీ, భూసంస్కరణలపై విశాలమున్న రాజకీయ పార్టీలతో పాటు రైతుసంఘ వ్యవసాయ కార్మిక సంఘ ప్రతినిధులతోను ప్రజా కమిటీలను గ్రామానికి మంది రాష్ట్రస్థాయివరకుఏర్పరచి కూడుల వంటే కార్యక్రమాన్ని నిర్వహించాలనీ, నిత్య జీవితావసర వస్తువు ధరలు తగ్గించాలనీ, కార్డులపై నెలకు 40 కేజీల బియ్యం యివ్వాలనీ కోరుతూ తీర్మానించారు.

ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు డిమాండ్

కాకినాడ పట్టణ కమ్యూనిస్టు సమితి మహాసభ తీర్మానం

కాకినాడ, నవంబరు 9

తూర్పు గోదావరిజిల్లా కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీని వెంటనే వెలకొల్పవలసిందిగాను, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని వెంటనే స్థాపించవలసిందిగాను కాకినాడ పట్టణ కమ్యూనిస్టు సమితి 10వ మహాసభ తీర్మానించింది.

మహాసభ శ్రీయుతులు మర్ల వెంకట రమణమ్మ అధ్యక్షతన అక్టోబరు 27 వ తేదీన జరిగింది జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ అల్లూరి వెంకటరామారావు జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితి రిపోర్టు యిచ్చారు

తరువాత పట్టణ పార్టీ నిర్మాణ కార్యకలాపాలపై కార్యదర్శి శ్రీ రామాయణం సత్యనారాయణ, విద్యార్థి యువజన కార్యకలాపాలపై యం. విజయకుమార్, మహిళా సమాఖ్య కార్యకలాపాలపై శ్రీమతి యం. వి రమణమ్మ ప్రవేశపెట్టిన రిపోర్టులపై చర్చ జరిగింది.

అనంతరం కార్యదర్శులతోను, యూనియన్‌ల అధ్యక్షుల కార్యదర్శులతోను, కమిటీ సభ్యులతోను కలిసి పట్టణ కమ్యూనిస్టు సమితిని, 7 గురుతో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు కమిటీ కార్యదర్శిగా తిరిగి శ్రీ రామాయణం సత్యనారాయణ ఎన్నికయ్యారు.

కాకినాడలో పర్టిలైజర్స్ కర్మాగారాన్ని, విశాఖలో ఉక్కు కర్మాగారాన్ని వెంటనే నెలకొల్పాలనీ, మత్స్య పరిశ్రమకు ప్రధాన కేంద్రమైన కాకినాడకు పిఠాపురం డైరెక్టరు

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం ఎస్. టి. యు.

స్కీము నెం. 64/74

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలు 1964 యొక్క 315 వ నిబంధన)

సమర్థవంతమైన, యుక్తమైన మిత వ్యయముతో కూడుకున్న కో ఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకము తయారుచేయు ప్రయత్నములో వున్నది. గాన పబ్లిక్ ప్రయోజనముల కొరకు షెడ్యూలు I లో తెలియపరచిన ఏరియా రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడుపుటకుగాను కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది.

మరియు అందుచేత ఈ అవసరముకొరకై దిగువ నీయబడిన షెడ్యూలుII లో తెలియపర్చబడినట్లు రాష్ట్రరవాణాసంస్థ ఒక పథకాన్ని సిద్ధముచేసినది అది పబ్లిక్‌కు తెలియచ్చుటకు మోటారువాహనముల చట్టం 1939 యొక్క 68-సి సెక్షన్‌క్రింద కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురించబడినది

షెడ్యూలు I

1. సంకల్పించిన స్కీముకునంబంధించిన ఏరియా లేక రూటు	ఆళ్ళగడ్డ - జమ్మలమడుగు

షెడ్యూలు II

1. రూటు (బయలుదేరు కేంద్రము మరియు టెర్మినస్ మరియు మధ్యగల ముఖ్యమైన కేంద్రాలు మరియు రూటు పొడవు)	ఆళ్ళగడ్డ జమ్మలమడుగు (వయా) తియ్యాలవాడ దిగంగరిన్న ఇంటేరు పూపేన్ గూడూరు క్రాస్‌రోడ్, మైలూర్, నొస్వాము (58 కి మీ)
2. ఏరియా(బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్, మధ్యగల స్టేషన్‌లతో రూట్లు పేర్లు మరియు రూటు పొడవు)	—
3. బస్సు సర్వీసా లేక మొపెడ్ సర్వీసా లేక రెండూనా.	మొపెడ్ సర్వీస్ - స్టేజి కారేజి
4. పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతరత్రా ఇతర వ్యక్తులు మినహాయించి రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడప తలపెట్టిన గరిష్ట, కనిష్ట వాహనాల సంఖ్య	ఈ క్రింది నోట్‌లో తెలియజేయబడినది మినహా ప్రతిపాదింపబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లున్న ఇతర వ్యక్తులందరూ మరియు ప్రతిపాదింపబడిన రూటుమీద పూర్తిగా లేక పాక్షికంగా ఓవర్ లాపింగ్ చేసే రూటులమీద స్టేజి కారేజి పర్మిట్లున్న ఇతర వ్యక్తులను పూర్తిగా మినహాయించి ఈ క్రింది బస్‌ల సంఖ్యనుమాత్రము సంకల్పించి ఇవ్వబడినది
(ఎ) గరిష్ట సంఖ్య	4
(బి) కనిష్ట సంఖ్య	1
(సి) టైపు	పెలూన్
(డి) కెపాసిటీ	44.60 సీటింగ్ కెపాసిటీ
5 పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతరత్రా ఇతర వ్యక్తులు మినహాయించి రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో ప్రతిపాదింపబడిన గరిష్ట, కనిష్ట ట్రిప్పుల సంఖ్య	ఈ క్రింది నోట్‌లో తెలియజేయబడినది మినహా ప్రతిపాదింపబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లున్న ఇతర వ్యక్తులందరూ మరియు ప్రతిపాదింపబడిన రూటుమీద పూర్తిగా లేక పాక్షికంగా ఓవర్ లాపింగ్ కలిగిన రూటులమీద స్టేజి కారేజిపర్మిట్లున్న ఇతర వ్యక్తులను పూర్తిగా మినహాయించి యీక్రింది రౌండ్ ట్రిప్‌ల సంఖ్యనువిర్వహించాలనిసంకల్పించబడినది గరిష్ట సంఖ్య - 12 కనిష్ట సంఖ్య - 8
6 ప్రత్యేక సందర్భాలలో నడుపుకొన్నవానికి వీలుగాను సర్వీసు నిర్వహణకు రిజర్వులో వుంచ సంకల్పించబడిన వాహనాల సంఖ్య	షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం వాహనాల సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును.
7 వాహనాలకు హాల్టింగ్ నిర్వహణ మరియు మరమ్మత్తులు కొరకు చేయబడిన ఏర్పాట్లు	ప్రస్తుతంవున్న మరియు నిర్మాణం ఉద్దేశింపబడిన ఎ. పి ఎస్ ఆర్. టి. సి. డిపోలు హాల్టింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు పొరబ్యాలను సమకూరుస్తుంది.
8. ప్రయాణీకుల సౌకర్యాలకి, సౌకర్యానికి చేయబడిన ఏర్పాట్లు	ముఖ్యమైన బస్ స్టేషన్‌ల మరియు వారి ప్రక్కన పెట్టిన నిర్మించాలని సంకల్పించబడినది దీనికి అదనంగా ముఖ్య ప్రదేశాలలో వేసవిలో మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయుటకు సంకల్పించబడినది.
9 రూటులో సర్వీసులకు సంబంధించి పైమేపేజర్ ప్రతులను ప్రదర్శించే సంకల్పించిన స్టాండులు మరియు హాల్టింగ్‌ల చేయబడిన ఏర్పాట్లు	బస్ స్టేషనులు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాలలోను పైమ్ టేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి
10 ప్రయాణీకులకు అడచడంగా పొరుగ్రామ తీసుకువెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించ బడినదా?	ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత అగేజీకి అదనంగా దాత్రపత్రికల పార్సిళ్ళు వ్యక్తుల సెంటరాని పార్సిళ్ళు మరియు పోస్టర్, మెయిలు సందులు అనుమతించ బడినవి.
11. రాష్ట్ర రవాణాసంస్థ నమర్పించాలని అభిలషించే ఏ యితర సమాచారమైనా	—

(సం) అజిత్‌సింగ్,

స్టేషన్: ముషీరాబాద్ హైదరాబాదు
తేదీ 30-10-74

బోర్డు : జనరల్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్
(రాష్ట్ర రవాణాసంస్థ)

ఈ స్కీము క్రిందివారికి వర్తించదు.

1. ఇతర రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు సంస్థలు
2. టౌన్ సర్వీస్ రూట్లలో ఇప్పుడు స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులు
3. ప్రతిపాదింపబడిన రూటులో 3 కిలోమీటర్లు కంటే ఎక్కువ కలవని టౌన్ సర్వీసు రూట్లకు మాత్రమే స్టేజి కారేజి పర్మిట్లున్నవారు
4. ప్రతిపాదింపబడిన రూటుమీద 3 కిలోమీటర్ల కంటే ఎక్కువ కాకుండా కలిసే రూటు లేక రూటులకు ఇప్పుడు స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులు

ప్రభుత్వ ఆర్థిక విధానాలపై బ్యాంకు ఉద్యోగుల పోరాటం

తిరువనంతపురంలో ప్రభాత్‌కార్ పిలుపు

తిరువనంతపురం, నవంబరు 9

విపరీతమైన ద్రవ్యోల్బణానికి దారి తీస్తున్న ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా బ్యాంకు ఉద్యోగులు పోరాటం సాగించాలని అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రభాత్‌కార్ నేడిక్కడ పిలుపిచ్చారు

కేరళ బ్యాంకు ఉద్యోగుల ఎమాల్యా రజతోత్సవ సభకు అయన ప్రారంభోత్సవం చేశారు ప్రస్తుత ఆర్థిక విధానాలను సరిచేయనిదే కార్మికుడి కొనుగోలు శక్తి పెరిగే దారేలేదు అందుకోలేదన్నారు బ్యాంకులు జాతీయంచేసినప్పటికీ ఇంకా బలహీన వర్గాలకు రుణాన్ని దుణాలివ్వడం సాధ్యం కాలేదు అన్నారు

ప్రదర్శన

నాలుగు రోజుల రజతోత్సవాల ప్రారంభం సందర్భంగా ఇదయం జరిగిన ప్రదర్శనలో వేలాది మంది బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు "పేదరిక నిర్మూలన నశించాలి" "అధిక ధరలు తగ్గించాలి అని వారు నినాదాలిచ్చారు

వరికోతలద్వారా నిధుల సేకరణ

పెదద్రాపూరులో 250మంది మహిళల ప్రదర్శన

శెనాలి, నవంబర్ 9

శెనాలి తాలూకా పెదరాపూరులో మహిళా సమాఖ్యకు నిధులసేకరణకై వరికోతల సందర్భంగా నేడు 300 మంది మహిళలు ప్రదర్శన జరిపారు

సమాఖ్య బ్యానరు పట్టుకొని చేబూనిన మహిళలు చురుకుగాను పాల్గొనిపోయారు పురుషులతోపాటు సమానవేతనం ఇవ్వాలనీ, భూములేట్లు పెంచాలనీ, అధికధరలు తగ్గించాలనీ వారు నినాదాలిచ్చారు

అనంతరం వారు 3 ఎకరాలలో కోతలు కోశారు. వ్యవసాయ కార్మికమహిళలు అగ్రభాగాన నిలిచి కోతలు చురుగ్గా సాగించారు

ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సమాఖ్య కార్యదర్శి శ్రీమతి గుమ్మడి రాజేశ్వరి స్థానిక మహిళా సమాఖ్య నాయకులు శ్రీమతులు సత్యవాణి, భాగ్యమ్మ షేక్ పరీదున్నిసా, యువ మహిళా నాయకులు భారతి, భాగ్యలక్ష్మి నాయకత్వం వహించారు

శ్రీకాకుళం జిల్లాలో పశుసంక్షేమానికి రు. 10.5 లక్షలు

శ్రీకాకుళం, నవంబరు 9

పట్టుపుత్ర పథకం కింద ఈ ఏడాది శ్రీకాకుళంజిల్లాలో పశు సంక్షేమానికి రు. 10.5 లక్షలను రాష్ట్రప్రభుత్వం కేటాయించింది గ్రామీణాభివృద్ధి మంత్రి శ్రీ ఎస్ వెంకటరామారెడ్డి నేడిక్కడ చెప్పారు.

శ్రీకాకుళం, విశాఖజిల్లాల్లో మూడురోజుల పర్యటన ముగించి సందర్భంగా అయన పత్రికలవారితో మాట్లాడారు.

అనుదాన పథకంలో పశువులు, కోళ్ల ఆహార మిశ్రమ కర్మాగారం ఏర్పరచేందుకు పై కేటాయింపులో రు 3 లక్షలు కేటాయిస్తామన్నారు పాలకొండ, పిరిపట్టం, రాజాంలలో కీలక గ్రామీణ కేంద్రాలకు 3 లక్షలు, చీపురుపల్లి, శ్రీకాకుళం తాలూకాల్లో పశుగణాభివృద్ధి కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలకు రు 2.5 లక్షలు, పశువైద్యశాలకు రు 2 లక్షలు కేటాయిస్తామన్నారు.

మంగళగిరిలో 4వ రోజు విరసనలు

మంగళగిరి, నవంబరు 9

విద్యుత్ రేషన్ పెంచాలని డిమాండ్ చేస్తూ నేడు జాతీయ రోడ్ మంగళగిరి స్టేట్ బస్ స్టేషన్ వద్ద ఆందోళన కారులు నిరాహారదీక్షలు కొనసాగాయి.

నిరాహారదీక్షలకు సర్వజన అభ్యుదయ సమితి అధ్యక్షులు శ్రీ అన్వారుపైలాలు నాయకత్వం వహించారు

మంగళగిరి మునిసిపల్ వైస్ చైర్మన్, పట్టణ కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ షేక్ అహమ్మదలీ, కొమ్మిశెట్ల శ్రీయుతులు గోలి నీలాస్వామి కొల్లగురునాథం, నిమ్రా మాధవ నారాయణ, రంగిశెట్టి రామారావు, కొంగర వెంకటరత్నం, నిమ్రామల్లి కాళ్ళసరావు, చిన్న పిల్ల్యుత్యాంగ్రెసుకార్యకర్త అంధ్రప్రదేశ్ సంచారజాతులఉపాధ్యక్షుడు, చక్రాలతిరువతి రాజా ఓరియంటల్ హైస్కూలు ఉపాధ్యాయుడు ఎస్ వెంకటాచారి, పామర్తి సత్యనారాయణ నేటి నిరసనలో పాల్గొన్నారు

ఈ సందర్భంగా శిబిరంవద్ద జరిగిన సభకు మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ గోలి గోపాలరావు అధ్యక్షత వహించారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చిమ్మన నాగభూషణం, షేక్ బషీర్ అహ్మద్ ప్రభృతులు ప్రసంగించారు

బరోడా మాజీ రాజా కాంగ్రెస్‌లో చేరిక

న్యూఢిల్లీ, నవంబరు 9

బరోడా మాజీ రాజా శ్రీ పతేసింగ్ రావ్‌గైక్వాడ్ (ఎం, పి,) నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీలో చేరుతున్నారు.

రు. 5 కోట్లతో టెలిఫోన్ విడిభాగాల ఫ్యాక్టరీ

విజయవాడ, గుంటూరుల మధ్య

విజయవాడ నవంబరు 9

విజయవాడ గుంటూరుల మధ్యదాదాపు రు 5 కోట్లవ్యయంతో టెలిఫోన్ విడిభాగాలను ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీని బదవ ప్రణాళికా కాలంలో కేంద్ర ప్రభుత్వం నెలకొల్పనున్నట్లు రాష్ట్రరోడ్లు, భవనాలశాఖ మంత్రి శ్రీ బసుమోలు వెంకట్రావు నేడిక్కడ ప్రకటించారు.

మద్రాసు - విజయవాడల మధ్య నేరుగా టెలిఫోను వేసుకొనే బద్ధకికి శ్రీ వెంకట్రావు లాంఛనంగాతూటై పునుండి ప్రారంభోత్సవం చేశారు

దేశంలో టెలిఫోన్ల రాకకి ఫ్యాక్టరీ అను నెల్పకొల్పనున్నట్లు, ఒక ఫ్యాక్టరీని ఆంధ్ర ప్రదేశ్ లో స్థాపించ నున్నట్లు కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ యస్ డి శర్మ తమకు తెలిపారన్నారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దీనినిగూర్చి కేంద్రంతో సంప్రదిస్తున్నదని, విజయవాడ, గుంటూరులమధ్య నెలకొల్పబడగలదని ఆయన చెప్పారు

మద్రాసు నుండి తమిళనాడు గవర్నరు శ్రీ కె షా చేసిన టెలిఫోన్ కాలును శ్రీ వెంకట్రావు అందుకున్నారు. కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ యస్. డి. శర్మకూడా ఫోన్ చేశారు

గుంటూరు నుండి హైదరాబాద్‌కు

గుంటూరు - హైదరాబాద్‌ల మధ్య నేరుగా బ్రాంచార్ చేసుకొనే పద్ధతి 1976 మేలో ప్రారంభంకాగలదని సభకు అధ్యక్షత వహించిన టెలిఫోన్స్ జనరల్ మానేజరు శ్రీ కామేశ్వరరావు చెప్పారు

విశాఖపట్నం, విజయవాడల మధ్య నేరుగా బ్రాంచార్ చేసుకొనే పద్ధతి 1976 76 లో ప్రారంభం కాగలదన్నారు విజయవాడ - మద్రాసులమధ్య బాడీకోయాక్షిల్ కేబుల్ ఏర్పాటాయనుండి దిగువన చేసుకున్నామని, యాంత్రికపరికరాలను హాలెండ్‌నుండి దిగుమతి చేసుకున్నామని వెల్లడించారు

డి యి టి శ్రీ శ్రీనివాసమూర్తి స్వాగతం చెప్పారు. టెలిఫోన్స్ డైరెక్టర్ శ్రీ ఎఱయ రావన్ వందన సమర్పణ చేశారు

విజయవాడ నుండి మద్రాసుకు నేరుగా బ్రాంచార్ చేయదలచినవారు ముందుగా 944 నెంబరు డయల్ చేసి అ తర్వాత మద్రాసు నెంబరు డయల్ చేయాలి.

(పి. పి.)

పౌదిలి తాలూకాలో వరద నష్టాలు

ముఖ్యమంత్రికి మెమోరాండం సమర్పణ

హైద్రాబాద్, నవంబరు 10

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కాకినాడ ప్రతిపక్షనాయకులు శ్రీ వి శ్రీకృష్ణ, పౌదిలి సమితి ప్రెసిడెంటు శ్రీ ఎస్ కాశీరెడ్డి నవంబరు 8 న కలిసి కలుసుకొని జిల్లాలో పౌదిలి తాలూకాలో సంభవించిన వరదలలో నష్టపడిన ప్రజలకు అవసరమైన సహాయ కార్యక్రమాలు చెరువుల మరమ్మతులు త్వరగా జరుగునుటకు తక్షణ ఉత్తరువు తీసుకోవాలని మెమొరాండం సమర్పించారు ముఖ్యమంత్రి, అర్థికమంత్రి వెళ్ళవచ్చి, సహాయ కార్యక్రమాలు జరుగుతున్నవని, మిగతా సహాయ కార్యక్రమాలు జరిగేలా చూస్తామని చెప్పారు

ఆంధ్రప్రదేశ్ సంపాయితీ శాఖ మంత్రి శ్రీ ఎన్. అక్కిరెడ్డి నేడు కాకినాడ వెళ్ళి, తెగిపోయిన 16 చెరువులు, 3 అనకట్టల 3 పేరు త్వరగా చేయాలని, ముఖ్యంగా, వీటి క్రింపున్న పైరును రక్షించుటకు అవసరమైన మరమ్మతు కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని మెమొరాండం సమర్పించారు మంత్రి వెంటనే అవసరతత్వాలు తీసుకుంటామని చెప్పారు

కొనసనమిల్లు ప్రైమరీ హెల్త్ సెంటర్

పౌదిలి సంపాయితీ సమితిలో కొనసనమిల్ల ప్రైమరీ హెల్త్ సెంటర్‌కు అస్పత్రి బిల్డింగులు లేనందున వాడుగ యింట్లో అస్పత్రి వున్నదని, కదులువల్ల గ్రామస్తులు గత అరు సంవత్సరాల నుండి బాధపడుతూ ఇబ్బందులేకపోతున్నారు. కాబట్టి ప్రభుత్వం వదలు అస్పత్రి వారుగనుచెల్లించాలని అస్పత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలనికోరుతూమెమొరాండాన్ని ఆంధ్రప్రదేశ్ అర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి, ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి శ్రీ రాజమల్లుకు శ్రీయుతులు యస్ కా రెడ్డి, పూల సుబ్బయ్య సమర్పించారు

మంత్రులు అవసరమైన తత్వాలు తీసుకుంటామని చెప్పారు.

ఒరిస్సాలో క్షామ పరిస్థితి

భువనేశ్వర్, నవంబర్ 10

ఒరిస్సాలో దాదాపు 120 లక్షల మంది ప్రజలు క్షామపరిస్థితిని ఎదుర్కొంటున్నారు

అక్టోబర్‌లో కురిసిన వర్షాలవల్ల కోస్తా ప్రాంతంలో కొంతమేరకు పరిస్థితి మారినా ప్రత్యేకించి కోరాపుట్ కళహండి పుల్బని బోలంగిర్ దెంకనాల్ సంబల్పూర్ జిల్లాల్లో పరిస్థితి తీవ్రరూపం దాల్చింది

అనేకచోట్ల అకలి చావులను గురించి వార్తలు వస్తున్నాయి అయితే రాష్ట్ర ప్రభుత్వం ధృవీకరించడం జరగలేదు

ఈ జిల్లాల్లో పొట్టకూటి కొరకు వలసే తంగా వుందని అధికార వర్గాలు అంగీకరించాయి

రాబోయే నెలల్లో ప్రత్యేకించి వేసవి కాలంలో మంచినీటి కొరత తీవ్రంగా వుంటుంది

మొత్తం 2478 గ్రామ పంచాయతీల్లో క్షామ పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించబడింది

ప్రభుత్వం సహాయ కార్యక్రమాలకొరకు రు 2.40 కోట్లు మంజూరు చేసింది మరో రు 2 లక్షలు గంజాం, కటక్ పూరి దెంకనాల్ జిల్లాల్లో సహాయ కార్యక్రమాలకు తుంజూరు చేయడం జరిగింది

పశ్చిమ, దక్షిణజిల్లాల్లో మంచినీటికొరత దృష్ట్యా ప్రభుత్వం దాహాలను త్రవ్వించడానికి పూనుకుంటుంది.

విజ్ఞాన, సాంకేతిక శాస్త్రాల సహకారం

రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 10

విజ్ఞాన సాంకేతిక శాస్త్రాల మధ్య పరస్పర సహకారం వుండాలని రాష్ట్రపతి శ్రీ వరాహగిరి వెంకట్‌గిరి నేడిక్కడఅన్నారు

బాలల జాతీయ సైన్సు ప్రదర్శనను ప్రారంభిస్తూ యువకులలో శాస్త్రీయ మానసిక దృక్పథాన్ని కలిగించాలని అన్నారు

అమాయకత్వం, మూఢనమ్మకాలను మొదట్ల నవాటినుండి ప్రజలను విముక్తి చేయటంలో విజ్ఞాన శాస్త్రాన్ని సక్రమంగా వినియోగించుకోవలసిన బాధ్యత కలదని అన్నారు.

ఆకాశవాణికి ఆదాయం

న్యూఢిల్లీ, నవంబర్ 10

వాణిజ్య ప్రకటనల ద్వారా 1973 లో ఆకాశవాణికి రు 4.86 కోట్ల ఆదాయం లభించింది

ఢిల్లీ, బొంబాయి వాణిజ్య ప్రసారాల సమయాన్ని పెంచడం వలన మరొక 18.6 లక్షల ఆదాయం లభించ వచ్చును.

నెలకొల్పదలచిన ఇతర కేంద్రాలు కూడా పనిచేయడం ప్రారంభిస్తే ఆకాశవాణికి ఆదాయం రు. 3 కోట్ల వరకు పెరగవచ్చును

కార్ల ఉత్పత్తి పరిశ్రమలో మాంద్యం

న్యూఢిల్లీ, నవంబరు 10

భవిష్యత్తులో గడ్డు పరిస్థితి ఎదుర్కొనవలసివస్తుందని, పరిశ్రమలో మాంద్యం ఏర్పడవచ్చునని దేశంలో కార్ల ఉత్పత్తి దారులు ఆందోళన చెందుతున్నారు

దేశంలో తయారయ్యే మూడు రకాల కార్లలో కొందింటికి గిరాకీ తగ్గిపోయింది పరిణామం జీ ఎస్ ప్రకటించడం, ఉత్పత్తి తగ్గించడం జరిగిందని యు. యన్. ఐ. సర్వేలో తేలింది

ఇంధన సంక్షోభం ధరల పెరుగుదల, రుణసౌకర్యాల స్తంభన పరిశ్రమ దెబ్బ తినటానికి కారణమని పరిశ్రమయజమానులు భావిస్తున్నారు

ఉత్పత్తి వ్యయం తగ్గించటానికి ఎటువంటి అవకాశాలేదని పేర్కొంటూ దారుకాలులపై పన్నుతగ్గింపజేసినదిగానూ రుణ సౌకర్యాలను పెడించడలసినదిగానూ ప్రభుత్వాన్ని కోరారు.

'స్టాండర్డ గాజెట్' కారుకు ఎటువంటి డిమాండ్ లేదని, ఏ కొనుగోలు దారైన షో రూమ్‌లోకి వచ్చి కారును తీసుకు వెళ్ళవచ్చని మద్రాసులోని స్టాండర్డు మోటార్స్ ప్రతినిధి ఒకరు చెప్పారు

నాలుగు నెలల క్రితం ఉత్పత్తి చేయబడిన కార్లలో సగం మాత్రమే అమ్ముడు ఉత్పత్తి చేయబడుతున్నాయి. ఈ ఫ్యాక్టరీలో పనిచేసే 1000 మందిలో దాదాపు సగం మంది లేఆఫ్ చేయబడ్డారు ఈ కారు ధర రు. 30 వేలకు పెరిగింది సంస్థలు మాత్రమే ఈ కార్లను కొనుగోలు చేయగలుగుతాయి అయితే ఈ సంస్థలకు రుణ సౌకర్యాలు అభించటం లేదు

"సంస్థలకు రుణ సౌకర్యాలు తగ్గించి" కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పన్నులు తగ్గించకపోతే ఈ కంపెనీ అనేక తీవ్ర సమస్యలను ఎదుర్కొనవలసివుంది.

ప్రస్తుతం ఒక్కొక్క కారుపై రు. 13 వేల దాకా పన్ను విధింపబడుతున్నది. పన్నును తగ్గించితే కార్లకు డిమాండ్ పెరిగే అవకాశముంది విడిభాగాల ధరలు పెరిగినందున ఉత్పత్తి వ్యయం తగ్గించే అవకాశాలు లేవు అని ఆ ప్రతినిధి చెప్పారు

ఈ కంపెనీ ఉత్పత్తిచేసే పెట్రోలుతో నడిచే ట్రక్కులు కూడా బాగా అమ్ముడు పోవటంలేదు వచ్చే వేసవినుండి ఈ ట్రక్కులకు డీజల్ ఇంజన్లను అమర్చాలని కంపెనీ ఆలోచిస్తున్నది.

1973-74 సంవత్సరంలో నెలకు సరాసరిన 2400 అంబాసిడర్ కార్లు ఉత్పత్తి చేయబడగా ప్రస్తుతం అవి నెలకు 1000 మాత్రమే ఉత్పత్తి చేయబడుతున్నవని కంపెనీలోని హిందుస్తాన్ మోటార్స్ ప్రతినిధి ఒకరు చెప్పారు

ఈ కంపెనీలో అంతరపరకు రిట్రెంచ్‌మెంట్ జరుగలేదు. అయితే రిట్రెంచ్‌మెంట్‌కు సంబంధించి ఈ కంపెనీ త్వరలో ఒక నిర్ణయం తీసుకోనున్నది

ఈ కారుపై రు 12000 దాకా పన్ను విధింపబడుతుంది ఉత్పత్తి వ్యయంలో ఈ పన్ను విలువ 60 శాతం

ఉత్పత్తిని పెంపుచేసేందుకు అంతర దేశాలలో కార్లపై పన్నులు తగ్గించబడుతున్నాయి అయితే మన దేశంలో పరిస్థితి యందుకు పూర్తి విన్నంగా వుంది. ప్రస్తుత పరిస్థితి సమయంలో ప్రభుత్వం ఈ పన్నులను కనీసం సగానికి తగ్గించాలి

పెట్రోలు ధర మూడు రెట్లు పెరగటంతో కొద్ది మంది మాత్రమే కార్లను వినియోగించగలుగుతున్నారు వాణిజ్య ఇతర సంస్థలు మాత్రమే ప్రస్తుతం కార్లను కొనుగోలు చేయగలుగుతున్నాయి

"ప్రీమియర్ ప్రెసిడెంట్"కు సంబంధించి కొత్త రిజిస్ట్రేషన్లు స్వల్పంగా పడిపోయాయి రిజిస్ట్రేషన్లు రద్దుచేసుకున్న సంఘటనలు కూడా వున్నాయి అని ప్రీమియర్ ఆటోమొబైల్స్ అధ్యక్షులు జాన్ డండ్ హిరాలందీ చెప్పారు

పైన పేర్కొన్న రెండు సంస్థలలాగే ఈ సంస్థ పరిస్థితి కష్టంగా లేదు ఈ సంవత్సరం ఈకంపెనీ 16 వేల కార్లను ఉత్పత్తి చేయాలని నిర్ణయించింది గత సంవత్సరం 15 వేల కార్లను మాత్రమే ఈ కంపెనీ ఉత్పత్తి చేసింది

వాహనాల ధరల పెరుగుదల, వాటి నిర్వహణవ్యయం పెరిగినందున ఉత్పత్తికి విఘాతం కలిగే అవకాశముంది అని అయనన్నారు.

పట్టాలుతప్పిన గూడ్సుబండి

హైద్రాబాద్, నవంబర్ 9

దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్-డ్రోణాచలం సెక్షన్‌లో ఉదానగర్ పక్కనామ స్టేషన్ల మధ్య నేడు ఒక గూడ్సు బండి పట్టాలు తప్పడంతో రైళ్ళ రాకపోకలు నిలిచిపోయాయి

ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని రైల్వే అధికారులు తెలిపారు.

బెంగుళూరు - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకుల్ని ఉదానగర్ నుండి బస్సులో సికింద్రాబాద్‌కు చేర్చారు.

సికింద్రాబాద్ - డ్రోణాచలం పాసింజరు బస్సు, సికింద్రాబాద్-మహబూబ్ నగర్ పాసింజర్లను, సికింద్రాబాద్ - కర్నూలు పాసింజరును రద్దు చేశారు

ఈ రాత్రికి మళ్ళా మామూలు రాకపోకలు పునరుద్ధరింపబడవచ్చును.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ఫారం - ఎస్.టి.యు.

స్కీమ్ నెం. 62/74

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల నిబంధనలు 1964 యొక్క 315 వ నిబంధన)

సమర్థవంతమైన యుక్తమైన మిత వ్యయముతో కూడుకున్న కో ఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకము తయారుచేయు ప్రయత్నములో వున్నది. గాన పబ్లిక్ ప్రయోజనముల కొరకు షెడ్యూలు I లో తెలియపరిచినట్లు ఏరియా రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందున ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌చే నడుపుటకుగాను కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది

మరియు అందుచేత ఈ అవసరముకొరకై దిగువనీయబడిన షెడ్యూలు II లో తెలియపర్చబడినట్లు రాష్ట్ర రవాణాసంస్థ ఒక పథకాన్ని సిద్ధముచేసినది, అది పబ్లిక్‌కు తెలియచ్చుటకు మోటారు వాహనముల చట్టం 1939 యొక్క 68-సి సెక్షన్‌క్రింద కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురించబడినది.

షెడ్యూల్ I

1 సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు	కొవ్వూరు-రాజమండ్రి

షెడ్యూల్ II

రూటు (బయలుదేరు కేంద్రము మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైనస్టేషన్‌లతోమరియు రూటు పొడవు)	(1) కొవ్వూరు - రాజమండ్రి (వయా) రోడ్ కం రైలు బ్రిడ్జి (8 కి మీ)
2. ఏరియా (స్టార్టింగ్ పాయింట్లు, టెర్మినస్, మధ్యగల స్టేషన్‌లతో రూటుల పేర్లు, రూటు పొడవు)	—
3 బస్సు సర్వీసా లేక మొపెడ్ సర్వీసా లేక రెండూనా	మొపెడ్ సర్వీస్ స్టేజి కారేజి.
4. పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతరత్రా వ్యక్తులు కలుపుకొని మినహాయించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడుపు తలపెట్టిన మోతాదు గరిష్ట, కనిష్ట సంఖ్య.	ప్రతిపాదింపబడిన రూటుమీద స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులను మరియు ప్రతిపాదింపబడిన రూటుమీద పాక్షికంగా లేక పూర్తిగాకలిసిన స్టేజికారేజి పర్మిట్లున్నఇతర వ్యక్తులను పూర్తిగా మినహాయించి, క్రింది నోట్‌లో నిర్దేశింపబడిన మినహాయింపులతో లోబడి ఈ క్రింది సంఖ్యలో బస్‌ల నడుపు తలపెట్టబడినది.
(ఎ) గరిష్ట సంఖ్య	8
(బి) కనిష్ట సంఖ్య	2
(సి) టైపు	పెలూన్
(డి) కెపాసిటీ	44.60 సీటింగ్ కెపాసిటీ
5 పూర్తిగా లేక పాక్షికంగా లేక ఇతరత్రా ఇతర వ్యక్తులు కలుపుకొని మినహాయించి రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోనూ నడుపు తలపెట్టిన గరిష్ట,కనిష్టట్రిప్పుల సంఖ్య	ప్రతిపాదింపబడిన రూటుమీద స్టేజి కారేజి పర్మిట్లున్న వ్యక్తులను మరియు ప్రతిపాదింపబడిన రూటుమీద పాక్షికంగా లేక పూర్తిగాకలిసిన స్టేజికారేజి పర్మిట్లున్నఇతర వ్యక్తులను పూర్తిగా మినహాయించి, ఈ క్రింది నోట్‌లో నిర్దేశింపబడిన మినహాయింపులతో లోబడి ఈ క్రింది రౌండ్ ట్రిప్పులు నిర్వహించ తలపెట్టబడినది. గరిష్ట నెంబరు 160 కనిష్ట నెంబరు 40
6. ప్రత్యేక సందర్భాలలో నడుపుకొన్నవానికి వీలుగాను సర్వీసు నిర్వహణకు రిజర్వులో వుంచ సంకల్పించబడిన వాహనాల సంఖ్య	షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం వాహనాల సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును.
7 వాహనాలకు హాల్టింగ్ నిర్వహణ మరియు మరమ్మత్తులు చేయబడిన ఏర్పాట్లు	ప్రస్తుతం వున్న మరియు నిర్మాణం ఉద్దేశింపబడిన ఎ. పి ఎస్ ఆర్ టి సి. డిపోలు హాల్టింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు పొరబ్యాలను సమకూరుస్తు

తిండిలేని ప్రజల సాయానికై ఒక రోజు పస్తు

ప్రపంచ ఆహార సభలో సూచన

రోమ్, నవంబరు 7

ప్రపంచ ఆహార సభలో పాల్గొనే 1200 మంది ప్రతినిధులు ఒక రోజు పూర్తిగా భోజనం మానివేసి, ఆ విధంగా మిగిలిన డబ్బు ప్రపంచంలో తిండిలేకుండా మాడుతున్న 50 కోట్ల ప్రజలకు పంపాలని ఒక వ్రాంచె శాస్త్రవేత్త ప్రసంగిస్తూ సూచించారు

అలా ఒకరోజు ఉపవాసం వుండడంవల్ల ఆకలి ఎల్లావుంటుందో పాఠం నేర్చుకోడానికి ప్రతినిధులకు అవకాశం అని స్తుందని కూడా ఆయన అన్నారు

పారిస్ విశ్వవిద్యాలయ అర్థికశాస్త్ర రచయిత, 70 సంవత్సరాల వృద్ధుడు రెనీడ్యూమాంట్ ప్రసంగిస్తూ సభలో పాల్గొంటున్న సభ్యులందరూ ఒకరోజు గుర్తుగా ఉపవాసం వుండవచ్చునని అన్నారు నవంబరు 13 వ తేదీ తన ఉపవాస దినంగా నిర్ణయించుకున్నాడు

అయితే తాను వృద్ధాప్యంవల్ల ఎక్కువగా తినేదేమీ లేదనీ తాను ఉపవాసం వున్నా మిగిలేది కూడా ఏమీ వుండదనీ చెప్పాడు అలాగే యితర ప్రతినిధులు ఒక రోజు భోజనం మానేస్తే ఒక్కొక్కరి భోజనం ఖరీదు 15 డాలర్ల వొన్నున 1200 మంది ప్రతినిధులపైనా 2 10 000 డాలర్లు మిగులుతుందని అన్నాడు సభ జరిగే 11 రోజులలో మధ్యాహ్నంపూట భోజనానికి మూడుటన్నుల పాస్తా, 12000 గుడ్లు, అరటన్ను చేపలు మూడు టన్నుల పళ్ళు తింటారనీ, 3000 లీటర్ల వైను, బీరు మినరల్ వాటరు తాగుతారనీ అన్నాడు

ఒకరోజు భోజనం మానెయ్యడానికి కొందరు ప్రతినిధులు అంగీకరించాడు. కొందరు దాని ప్రాధాన్యత ఏమీలేదన్నాడు.

శ్రీనగర్ వద్ద త్రవ్వకాలు

ఖనిజ వాయువుల కమిషన్ నిపుణుల నిర్ణయం

శ్రీనగర్, నవంబరు 10

ఇక్కడికి 11 కిలోమీటర్ల దూరంలో వున్న సుత్‌గ్సుకలాన్‌లో ఖనిజ వాయువు నిధులకై త్రవ్వకాలు సాగించాలని మానవ ఖనిజ వాయు కమిషన్ నిపుణులు తుది నిర్ణయం చేశారు

కాశ్మీరు లోయలో ఖనిజవాయువు, నూనె నిధులకోసం నాలుగు స్థలాలను ఎంపిక చేశారు

వచ్చే సంవత్సరం జనవరి ప్రారంభంలోనే యిక్కడ తొలిసారిగా నూనె త్రవ్వకాలు ప్రారంభించబడవచ్చునని భావించబడుతోంది

అమెరికా-ఇజ్రాయిల్ ఆయుధ ఒప్పందం ధృవీకరణ

ఇజ్రాయిల్ మంత్రిచే

యెరూసలెం, నవంబరు 10

అమెరికానుండి ఎక్కువగా ఆయుధాలతో కూడిన నౌకలు యింకా రావలసి వున్నాయని ఇజ్రాయిల్ ధృవీకరించింది

ఇజ్రాయిల్‌కు అమెరికా అడ్డంగా ఆయుధాలు సరఫరా చెయ్యడానికి హామీ యిచ్చినట్లు త్వరలోనే ఆయుధాలు తమకు చేరనున్నట్లు సమాచారమంత్రి మోషేజనరర్ అహరన్ యారీవ్ నిన్న పత్రికా గోష్ఠిలో చెప్పాడు

అమెరికా ఇజ్రాయిల్‌తో ఆయుధ సరఫరాపై కొత్తగా ఒప్పందం చేసుకున్నట్లు యారీవ్ ప్రకటన ప్రచారమంగా ధృవీకరిస్తోంది గత నెలలో ఇజ్రాయిల్ ప్రధాని ఇత్‌జాక్ రబీన్ వాషింగ్టన్ వెళ్ళినప్పుడు ఆ ఒప్పందం జరిగినట్లు ఆయన చెప్పారు

శ్రీలంకలో ఉగ్రవాదుల అరెస్టులు

కొలంబో నవంబరు 9

శ్రీలంకలో ఉగ్రవాద సంస్థల సభ్యులను పోలీసులు నేడు అరెస్టుచేయడం ప్రారంభించారు

అత్యవసర చట్టంమేరకు ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకె నిన్న ఉత్తర్వులు జారీ చేశారు

'పేరడిగ సుంగ కళియా' (తూర్పు దళి) కుపాహన (నల్ల దీపం) విప్లవ కర తడుణ సంవిదానయో (విప్లవకర యువజన సంఘటన) సంస్థల వారిపై ఈ అరెస్టులు సాగుతున్నాయి శ్రీమతి సిరిమావో ప్రభుత్వాన్ని కూలదోయ యత్నిస్తున్నారని వారిపై ఆరోపించ బడింది.

దేశంలో 80 వేల బోగస్ పరిశ్రమలు

న్యూఢిల్లీ, నవంబరు 8

దేశంలోని 2 లక్షల 32 వేల 794 లక్షు పరిశ్రమలకు 80 వేల పరిశ్రమలు లేనే లేవు లేదా శాశ్వతంగా మూతవడ్డాయని అధికార సమాచారం తెలిపింది

మహారాష్ట్రలో మొత్తం 39 400 లక్షు పరిశ్రమల్లోమూత పడిన అస్థిత్వంలో లేని వాటి సంఖ్య10వేలు ఉత్తరప్రదేశ్‌లో 6000 మూతపడిన లక్షు పరిశ్రమ లున్నాయి బీహార్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ నుండి ఇంకా అందవలసిన అందనంతున బోగస్ సంస్థల సంఖ్య ఇంకా ఎక్కువే ఉండగల దనుకుంటున్నాడు

మితవాద కుట్రలకు నిరసనగా రాష్ట్రంలో పలుచోట్ల ప్రదర్శనలు

గోదావరిఖని, నవంబరు 8

మితవాద అభివృద్ధి నిరోధకులకుట్రలకు వ్యతిరేకంగా గోదావరిఖనిలో ఈనెల 2 వ కమ్యూనిస్టుపార్టీ, యువజన విద్యార్థి, కార్మికులు వెయ్యిమందితో ఊరేగింపు జరిపారు

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆఫీసునుండి ప్రారంభమై కుమారమంగళం చౌక్‌నుండి పోలీస్‌స్టేషన్, గాంధీనగర్ల మీదుగా యూనియన్‌ఆఫీసుకు చేరుకున్న యీ ఊరేగింపుకు శ్రీయుతులు ఎం నారాయణ, పి రాములు, జి సత్యనారాయణ, వై గట్టయ్య నాయకత్వం వహించారు.

ప్రజాస్వామ్య బూనికోర్ జయప్రకాశ్ నారాయణ్ అభివృద్ధి నిరోధకుల కుట్రలు నశించాలి అని నినదించారు.

తర్వాత జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు వై గట్టయ్య ఎం నారాయణ ప్రసంగించారు.

హుజూర్‌నగర్

సంపూర్ణ నిష్పక్షం ముసుగులో రెచ్చగొడుతున్న జయప్రకాశ్ విప్లవ ప్రతీపాత ఉద్యమాన్ని తిప్పి కొట్టాల్సిందిగా హుజూర్ నగర్ పట్టణయువజన, విద్యార్థి ఫెడరేషన్ జనరల్‌బాడీ సమావేశం పిలుపిచ్చింది

ఈ సమావేశం యీ నెల 6 వ తేదీన శ్రీ చంద్రగంటి రాములు అధ్యక్షతన జరిగింది శ్రీయుతులు చిల్కురాజు సత్యయ్య, సత్యనారాయణరెడ్డి సంపనిర్మాణం, దేశ రాజకీయ పరిస్థితి వివరించారు

శ్రీ ఇక్కుర్తి సర్వయ్య అధ్యక్షులుగా ఎస్ వి యస్ రామయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ డి సుబ్బయ్య కార్యదర్శిగా, శ్రీ నసీరుద్దీన్ సహాయ కార్యదర్శిగా, శ్రీ చంద్రగంటి రాములు కోశాధికారిగా 14 మందితో శాశ్వతిక కమిటీ ఎన్నికైంది

పట్టణంలో రాత్రి పాఠశాల నడపాలని నిర్ణయించారు.

ఇల్లెందులో

మితవాద కుట్రలకు వ్యతిరేకంగా ఇల్లెందులో యీనెల 2 న యువజన విద్యార్థి, మహిళా సమాఖ్య, పార్టీ కార్యకర్తల జనరల్‌బాడీ సమావేశం జరిగింది

ఇదే సందర్భంగా 21 ఏటు యువజన సమాఖ్యశాఖ ఆఫీసు ప్రారంభోత్సవం జరిగింది ప్రచారమంగా శ్రీ మస్తాన్ వజాకాని స్మరణ చేశారు తర్వాత జిల్లా యువజన సమాఖ్య కన్వీనర్ శ్రీ టి వి చౌదరి ఆఫీసుకు ప్రారంభోత్సవం చేశారు సమావేశము శ్రీ మామిడి వెంకటి అధ్యక్షతన జరిగింది సమావేశమునకు యువజన విద్యార్థులు, బాలసంఘ సభ్యులు, మరియు మహిళా, పార్టీ కార్యకర్తలు చదువులు మానివేయాలనడం అరాచకానికే దారితీస్తుందని జమాతే ఇస్లామీ అధ్యక్షుడు మౌలానా మహమ్మద్ యూసఫ్ నేడిక్కడ హెచ్చరించాడు

మూడురోజులపాటు జరిగేజమాతేఇస్లామీ ఐదవ జాతీయ మహాసభ ప్రారంభ సందర్భంగా ఆయన అధ్యక్షోపన్యాసమిచ్చారు

పై తరహా ఆందోళనలు నియంతృత్వంపై విశ్వాసమున్నవారిని ప్రోత్సహిస్తాయన్నాడు అధికారపార్టీ నాయకత్వానికి ప్రతిపక్ష ప్రముఖులకూ మధ్య జరుగుతున్న బాహాటమైన సంఘర్షణ మంచిది కాదన్నాడు.

రేడియో

మంగళవారం నవంబరు 12

శక 1896 సం. కార్తీక 21

హైద్రాబాద్ - (ఎ)

40.4 మీ (7140 కిలోహెర్జ్)

6 00 వందేమాతరం; 6.02 మంగళధ్వని కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని: శ్రీరామ స్తవం, సం వదాయ కీర్తనలు 7 30 సంగీతసుధ; 7 45 చిత్రసీమ అంతమన మంచికే, మాతృ దేవత గాలి మేడలు, బుద్ధి మంతుడు; 11.40 ఉన్నత పాఠశాలకు 8 వ తరగతికి - సాంఘికపు పాఠం; 12 00 డి రామవాచారి; 1.10 చిత్రసీమ : ఈడు - జోడు, తుదన చెల్లెలి కోసం, పి బి డి 2.10 ఉన్నత పాఠశాలకు - 8 వ తరగతికి 5.30 డి రామవాచారి; 7.40 గీతమాలిక; 8.00 నాటిక పి రిలే; 8.30: డి రామవాచారి 8.40 సంగీత సుధ-ఎమ్ ఎస్. గోపాలకృష్ణ 9 45 ఫిల్మ్ ట్యూన్‌లు; 10 00- మందాలరామారావు నేపథ్య 10.30 ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీ (1330 కిలోహెర్జ్)

6 00 వందేమాతరం; 6.05 భక్తిరంజని; దేశభక్తిగేయం రామదాసకీర్తనలు హనుమాన్ చాలీసా 6.55 వాద్యబృందం 7.15 సంగీత శిక్షణ సీనియర్లకు 7.30 భక్తిపూర్వక సంగీతం - బుద్ధిమంతుడు బొబ్బిలి యుద్ధం భక్తకబీరాం; 8.20 కె శేషాద్రి-వయొలిన్ 11.45 ఉన్నత పాఠశాలలకు - హై కిలే 12.00 కె శేషాద్రి - వయొలిన్ 1 20 లలిత సంగీతం - గణేశ్వరరావు బాబూరావు 2.10 ఉన్నత పాఠశాలలకు; 6 20 చిత్రతరంగిణి ఇంటిదొంగలు; 7.40 నేద్యసమాచారం 7.45 యువవాణి లలిత సంగీతం 8.00 'కింద నుండి పైకి - నాటిక; 8.45 లలిత సంగీతం - గణేశ్వరరావు బాబూరావు 10 00 నరకాసుర వధ - కథా కాలక్షేపం కూచిభొట్ల కోటేశ్వరరావు 11.00 ప్రసార సమాప్తి

అమెరికా ఎన్నికలో నల్లజాతి సభ్యుల ఎన్నిక

న్యూయార్క్, నవంబరు 8

కాలిఫోర్నియా రాష్ట్రం నుండి వాల్టర్ ఫాంట్రాయ్ కాలిఫోర్నియాలో మరొక నల్లజాతి ఎన్నికయ్యాడు రోనాల్డ్ వి డెల్లమ్స్ అనికయ్యారు

కాలిఫోర్నియా రాష్ట్ర లెఫ్టినెంటు గవర్నరుగా డెమోక్రాటిక్ వెనేటర్ మెర్విన్ డైమెల్లీ ఎన్నికయ్యాడు కన్సర్వేటివ్ ఎరిక్ జాన్‌హాల్మర్‌పై డైమెల్లీ పోటీ చేశాడు

కాలరీస్ కాలిఫోర్నియాల గవర్నర్లుగా ప్రచారమంగా నల్లజాతివారు ఎన్నికయారు పెనెస్సీ రాష్ట్రంలో విక్టర్ అనువరుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి అయిన కుకెన్‌డార్‌పై నల్లజాతి అభ్యర్థి విన్ ఎన్నుకున్నారు ప్రతినిధుల సభకు 10 గురు నల్లజాతి సభ్యులలో 14 మంది తిరిగి ఎన్నికయ్యారు వీరంతా డెమోక్రాట్లు

ది ట్యూబర్‌క్లోసిస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా
న్యూ ఢిల్లీ
25 వ టి బి సీళ్ళ అమ్మకం కార్యక్రమం

ట్యూబర్‌కల్ బసిలెస్ అని పిలవబడే క్రిమినుండి వచ్చేదే క్షయవ్యాధి క్షయ వ్యాధితో బాధపడే వ్యక్తుల ఊపిరితిత్తులలో ఈ క్రిములు మిలియన్ల కొంది ఉంటాయి అటువంటి వ్యక్తులు మిలియన్ల కొంది ఉంటారు అవ్యక్తులు దగ్గినపుడు, తుమ్మినపుడు, ఉమ్మివేసినపుడు ఆ క్రిములు బయటికి వస్తాయి అవి గాలిలోకలిసి ఆరోగ్యంగా ఉన్నవారికి అంటుకుంటాయి

మీరు టి బి నుండి రక్షణ పొందండి సలహా కొరకు మీ టి బి అసోసియేషన్‌ను అడగండి టి బి సీళ్ళు కొనుటద్వారా మీ టి బి అసోసియేషన్‌ను బలపరచండి సీళ్ళు టి బి క్లినిక్స్, టి బి హాస్పటల్స్, టి బి సెంటర్స్ మొదలగువానివద్ద దొరకును

స్థల దాతలు: సోరబ్‌జి నౌరోజి & కం, బొంబాయి

ఆంధ్రప్రదేశ్ పురజనులకు మాత్రేయోత్సవములు
మా ఖాతాదార్లకు దీపావళి సందర్భమున
శుభాకాంక్షలు
నూతనముగాతగిన రేట్లుపై మిల్లువారు
ప్రభుత్వమువారు నిర్ణయించిన రేట్లుపై
శ్రీ సిల్కో సూపర్ షోరూమ్ మేనేజ్‌మెంటు
వారు విక్రయించుటకు నిర్ణయించినారుకనుక
ఈ దీపావళి సదవకాశమును జారవిడువకండి
అనేక నూతన రకములు వచ్చియున్నవి
త్వరపడండి!
ఫోన్: 76912
శ్రీ సిల్కో సూపర్ షోరూమ్
ఖిసెంట్‌రోడ్ * విజయవాడ 2

10%
పండుగ
తరుణంలో
ప్రత్యేక రిబేటు
14-11-74 వరకు
Co-optex
HANDLOOM FABRICS
Butterfly is Handloom
your money's worth
on silks 10% + 10%

మీరు ఎదురుచూస్తున్న బూజు నాశకమందు!

డాయ్‌ఫోల్‌టాన్ 'సతత' చర్యగలిగి దీర్ఘకాల ముండగల రక్షణనిస్తుంది.

- జీవసంబంధమై, పాదరస రహితమై 'సతతము' నిల్వ ఉండే చర్య గల్గినది
- విస్తృత-చర్య గల్గినది— 100% పైగా బూజు సంబంధమైన తెగుళ్ళను అదుపులో పెడుతుంది.
- దిగుబడిని అధికం చేసేందుకు తోడ్పడుతుంది మరియు పండు యొక్క రంగును పెంచుతుంది
- విత్తనాలపై వేయవచ్చును. ఎకరానికి అయ్యే ఖర్చు తగ్గిస్తుంది.

వివరాలకు ఈక్రింది అడ్రసుకు వ్రాయండి:
రాల్లీస్ ఇండియా లిమిటెడ్
పర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,
320, లింగిచెట్టి స్ట్రీట్, మద్రాసు

RALLIS TATA FISON PESTICIDES
రాల్లీస్ ఇండియా లిమిటెడ్
పర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్,
31, రేవరీస్ స్ట్రీట్, బొంబాయి 400 001

DIFOLATAN® is the Registered Trade Mark of Chevron Chemical Company San Francisco California, U S A., for a sulphenimide fungicide

OBM-3132 A TEL



మీరు చవిమాసే ప్రతి హనీ బీ బ్రాంది
గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్నభాగం ఉంది

హనీబీ బ్రాందీ చవిచూడండి ఒక్క సారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి



హనీ బీ
బ్రాంది
ఆ ప్రెంచి అనుభూతి కోసం!

మార్కెట్ చేయువారు హెడ్ ఆఫ్ సన్స్ బిజినెస్ పెడ్
బ్రాంచర్ చేయువారు మేకర్లాపెర్ డివిజిక

విశాలాంధ్ర విద్యాసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్; టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రామకృష్ణారావు. ముద్రణ: స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ. 520004 R. No. 1138/57.